నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
బుధవారం ఆగస్టు 07, 2024 www.navatelangana.com

చిరస్మరణీయుడు ఆచార్య జయశంకర్

కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నవతెలంగాణ-వరంగల్

చిరస్మరణీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. తెలం గాణ రాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళ వారం జరిగిన కార్యక్రమం లో కలెక్టర్ విద్యార్థులతో కలసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు, మలి దశ తెలంగాణ ఉద్యమం లో ఆయన పాత్ర మరువలేనిదని ప్రత్యేక తెలం గాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జయశంకర్ సార్ చేసిన కృషి, త్యాగాన్ని తెలంగాణ ప్రజలు సదా స్మరించుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహి స్తున్నదన్నారు. జయ శంకర్ జయంతి సంద ర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిం చాలని కలెక్టర్ అధికా రులను సూచించారు. ఈ నెల 9 వరకు నిర్వహి స్తున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు జన్మ దినం జ్ఞాపకంగా వారి నామకరణంతో మొక్కను నాటాలన్నారు. ప్లాస్టిక్ ఉపయోగం వలన భూసారం యొక్క ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపర్, జ్యూట్ సంచులు ఉపయోగించుకునేందుకు ప్రజల్లో చైతన్యం కల్గించాలన్నారు. ఈకార్య క్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, పర్యవేక్షకు లు రమేష్, చంద్రశేఖర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ సార్

నగర మేయర్ గుండు సుధా రాణి



వరంగల్:

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచా ర్య జయశంకర్ సార్ అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్వాప్ని కుడు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మేయర్ పాల్గొ ని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జయశంకర్ సార్ చేసిన కృషి, త్యాగాన్ని తెలంగాణ ప్రజలు సదా స్మరించుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని అధికారిక కార్యక్రమంగా నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలంగాణ రాష్టం సాధించాలనే సంకల్పంతో నాడు ఉ మ్మడి రాష్ట్రంలో తెలంగాణ పట్ల కొనసాగుతున్న వివక్షను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని, జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, ఆయన ఆశయ సాధన ను కొనసాగిం చాల్సిన అవసరం ఉందని, స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించారని, మలి దశ తెలంగాణ ఉద్యమం లో ఆయన పాత్ర మరువలేనిదని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని 6 దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ఆయనకే దక్కుతుందని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఇన్‌ఛార్జ్అదనపు కమి షనర్ కృష్ణారెడ్డి, సిటీ ప్లానర్ శైలజ, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఎసిపి ఖలీల్, జేఏఓ జగదీశ్వరి, సూపరింటెండెంట్‌లు బాకం సంతోష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' కథనానికి స్పందన

ఇసుక క్వారీ, తరలింపు పనుల పరిశీలన

క్వారీ నిర్వాహకులను హెచ్చరించిన రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-మంగపేట:

'నవతెలంగాణ' దినపత్రికలో మంగళవారం కలెక్టర్ గారు.. కాపాడండి సారు.. అనే శీర్షికన చుంచుపల్లి ఇసుక క్వారీ గురించి ప్రచు రితమైన కథనానికి స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించారు. మంగ ళవారం స్థానిక తహసీల్దార్ భైరి వీరస్వామి, డిటి నాగమల్లేశ్వరరావు ఇతర రెవెన్యూ సిబ్బందితో కలిసి చుంచుపల్లికి వెళ్లి ఇసుక క్వారీలు, ఇసుక తరలింపు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన క్వారీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సమయపాలన పాటిస్తూ ఇసుక తరలింపు చేపట్టాలని, రోడ్డుపై లారీలను నిలుపకూడదని తెలిపారు. రోడ్డుపైన మితిమీరిన లారీలను నిలిపి రవాణాకు ఆటంకం కలిగించకూడదని వెల్లడించాడు. నిబంధనలు ఉల్లంఘించి ఇసుక తరలింపు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్, ఏసుపాదం పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు లేకుండా జీపీ నిర్మాణ పనులు

పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా..చర్యలు తీసుకోని అధికారులు

కాంట్రాక్టర్ కనుసన్నల్లో అధికారులు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని కొంకపాక లో నూతనంగా నిర్మిస్తున్న జీపీ బిల్డింగ్ నిర్మాణం కాంట్రాక్టర్ మళ్లీ అదే విధంగా అస్తవ్యస్తంగా పనులు నిర్వహిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత నెల 30న జీపీ నిర్మాణ పనులు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నాడని పలు పత్రికలలో ప్రచురించినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మామూళ్ల కారణంగానే దృష్టి పెట్టడం లేదని స్థానికులు చెబుతున్నారు. వారంరోజులు పనులు నిలిపివేసి మరల పునాది కట్టకుండానే బేస్‌మెంట్ నిర్మించారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పనులు జరిగే చోట లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యంగా పనులు నిర్వహిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. బిల్డింగ్ నిర్మాణం మొదట్లోనే ఇలా ఉంటే పూర్తయ్యే వరకు ఇంకా ఎలా ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. పిఆర్ ఏఈ కి గ్రామస్తులు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడమే కాక ఫిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లను కాంట్రాక్టర్లకు చెప్తుందని ఆరోపిస్తున్నారు. బేస్‌మెంట్ నిర్మాణం తొలగించి, పునాది నిర్మాణం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, సంబంధిత కాంట్రాక్టర్‌కు ఈపనిని రద్దు చేసి వేరే కాంట్రాక్టర్‌కు అప్పగించి, నాణ్యతతో పనులు జరిగేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టాలి

ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలు అరికట్టేందుకు కృషి చేయాలని తాడ్వాయి ఎస్సై ననుగంటి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మండలంలో పస్రా - తాడ్వాయి మధ్యలో 163 వ జాతీయ రహదారి పై ప్రమాదాలు అరికట్టే లక్ష్యంతో యాక్సిడెంట్ జోన్ల పరిధిలో (మూలమలుపు) వద్ద ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాడ్వాయి పోలీసులు మంగళవారం ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పస్రా, తాడ్వాయి మధ్య జాతీయ రహదారి లో అత్యంత ప్రమాదకర ఆక్సిడెంట్ జోన్లను గుర్తించి వాహన సోదరులు అప్రమత్తం చేసే నిమిత్తం ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. ప్రాణాలు చాలా విలువైనవి అని అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు నివారించవచ్చున్నారు. వాహనదారులు అతివేగం ప్రమాదకరమని గుర్తించాలని, మద్యం సేవించి, సెల్ ఫోన్లు తో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, మైనర్ లు డ్రైవింగ్ చేస్తే బిఎన్ఎస్, ఎంవీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పోలీసులు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయాలతో ముందుకు వెళ్ళాలి: కలెక్టర్ దివాకర టీఎస్



నవతెలంగాణ-ములుగు డెస్క్

జయశంకర్ ఆశయాలతో ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నిర్వహి ంచిన కార్యక్రమంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, సిహెచ్.మహేందర్ జీ.డిపిఆర్ఓ రఫీక్, డీఏఓ విజయ చంద్ర, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, సూపర్ ఇండెంట్ మహేష్ బాబు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ఎక్కువగా చెట్లు పెంచాలి



రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ఎక్కువగా చెట్లు పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మంగళవారం గోవిందరావు పేట మండలం చాల్వాయి గ్రామం బుస్సాపూర్ రోడ్డు లో గల 5 వ బెటాలియన్ క్యాంపులో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం ప్రత్యేక అధికారి, ఎస్. క్రిష్ణ ఆదిత్య, లేబర్ డైరెక్టర్, ఉపాధి అండ్ శిక్షణ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఓఎస్‌డీ మహేష్ బాబా సాహెబ్ గీతే, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, సీఎంటి టి.అలెక్‌లతో కలసి స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం వ్యాస రచన, ఉపన్యాసంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సరిఫికేట్స్, బహుమతులు అందచేశారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చెట్లను పెంచకపోవడం, ఉన్న చెట్లను నరికి వేయడం వంటి కారణాలవల్ల వాతావరణ సమతుల్యాన్ని కాపాడడంలో విఫలమవుతున్నామని, అందువల్ల పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం అందరిపై ఉందని , ఇందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమంలో విద్యార్థులు ,యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని, మొక్కల పెంపకంలో భాగంగా పండ్ల మొక్కలతో పాటు, పూల మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛదనం, పచ్ఛదనం కార్యక్రమాన్ని 5 రోజులు మాత్రమే కాకుండా నిరంతరప్రక్రియగా అలవాటు చేసుకోవాలన్నారు. అములుగు జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉన్న జిల్లా అని, జిల్లాలో 100 కిలోమీటర్ల మేర గోదావరి నది పరవళ్ళు, ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షించే పర్యాటక ప్రాంతాలకు ములుగు జిల్లా కేంద్ర బిందువుగా ఉందని మంత్రి కొనియాడారు. మానవుడు నివసించే పరిసర ప్రాంతాలు పచ్ఛదనంగా-స్వచ్ఛదనంగా ఉంటేనే జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని, మరింత బాధ్యతగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని మంత్రి తెలిపారు. చెట్లను ఎక్కువగా పెంచడం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిపై పడే అవకాశం ఉండదు. కాబట్టి భూగర్భ జలాలు పెరిగే అవకాశం కూడా ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో కుంటలు చెరువుల పరిసర ప్రాంతాలలో చెట్ల పంపకం చేపట్టాలని సూచించారు. సైంటిఫికంగా ఒక ప్రణాళిక బద్ధంగా చెట్ల పెంపకం జరిగేలా చూడాలని జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్‌జాదవ్‌ను కోరారు. అనంతరం జిల్లా ప్రత్యేక అధికారి క్రిష్ణఆదిత్య మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో మొక్కలను నాటడం జరుగుతుందని, నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా తప్పనిసరిగా చూసుకోవాలని సూచించారు. మొక్కలను కాపాడే బాధ్యత కేవలం అధికారులదే కాదని ప్రతి ఒక్కరి తప్పనిసరి విధులలో మొక్కలను కాపాడడం ఒక భాగమని పేర్కొన్నారు. మొక్కలు ఎక్కువగా ఉన్నచోట సమృద్ధి అయిన వర్షపాతం నమోదవుతుందని, వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని నగర ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉండటానికి ప్రధాన కారణం పచ్చదనమే అని , దానితో పాటుగా నివసించే ప్రదేశాలు పరిశుభ్రంగా చూసు కుంటే ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురికారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్ఛదనం పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని , పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోకపోతే అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంటుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమానికి శ్రీకారాం చుట్టిందని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెట్లను బాధ్యతయుతంగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, మండల ప్రత్యేక అధికారి విజయ చంద్ర, ఎంపిడి ఓ, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రీనరీ పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం-పచ్ఛదనం..

కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

నవతెలంగాణ - పర్వతగిరి

గ్రీనరీ పెంపు లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 5 రోజుల "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమం చేపట్టిందని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ నెల 9వ తేదీ వరకు జరిగే "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులచే "స్వచ్ఛదనం - పచ్ఛదనం"పై, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. మండల వ్యాప్తంగా స్వచ్ఛదనం- పచ్ఛదనం, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులచే వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాలని కలెక్టర్ కోరారు. ప్లాస్టిక్ వాడకంతో వచ్చే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. గ్రామంలో నిర్వహించిన శ్రమదానంలో గ్రామస్తులతో కలసి పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గ్రీనరీ పెంచే దిశగా మొక్కలు నాటి వాటిని పూర్తి స్థాయిలో సంరక్షించాలన్నారు. అంతకుముందు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఇల్లంద జెడ్పి



హెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులతో కలిసి పాల్గొని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వెంకట్రామరెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఇజ్జగిరి, ఎంపిడిఓ వెంకటరమణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ పోస్టుల నియమాకాల్లో అవకతవకలు..!



ఎంపిక ఏజెన్సీకి అప్పగింత..లోపించిన పారదర్శకత..

తుంగలో రూల్ ఆఫ్ రిజర్వేషన్..

పుట్టింది వరంగల్ జిల్లా అయినా..స్థానికేతరంటూ తిరస్కరణ

అడ్డదిడ్డ తిరకాసు..ఆందోళనలో అభ్యర్థులు..

కలెక్టర్ నేతృత్వంలోని డీఎస్సీకి అప్పగించాలని డిమాండ్

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియమాకాల్లో అవకతవకలు చోటుచేసుకుంది. ఎంపికంతా ఏజన్సీకి అప్పగించడంతో నియమాకాల్లో పారదర్శకత లోపించింది.. రూల్ ఆఫ్ రిజర్వేషన్, స్థానికతపై స్పష్టత లేకుండా పోయింది. 29 విభాగాలలో 212 ఔట్ సోర్సింగ్ పోస్టుల నియమాకాలను ఏ జివో ప్రకారం చేపడుతున్నారో నోటిఫికేషన్‌లో పేర్కొనకపోవడంతో అనుమానాలు వ్యక్తమతున్నాయి. జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డిస్ట్రిక్ట్ సెలెక్టింగ్ కమిటీ (డీఎస్సీ) చేపట్టాల్సిన నియమాకాల బాధ్యత ఒక్క ఏజన్సీకి అప్పగించడంపై అభ్యంతరాలు వ్యక్తమతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్డదిడ్డ తిరకాసులతో ధరఖాస్తులను తిరస్కరించి అర్హులకు అన్యాయం చేస్తున్నారని అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్య కళాశాలలోని వివిధ స్థాయి 54 కాంట్రాక్టు ప్రొఫెసర్ పోస్టులను మాత్రం కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ ఎంపిక చేసింది. ఔట్ సోర్సింగ్ పోస్టులు మాత్రం ఏజన్సీకి అప్పగించడం వల్ల ఎంపికలో పారదర్శకత లోపించి అవకతవకలకు దారి తీసింది. పోస్టుల ఎంపికలో బేరసారాలు కూడా సాగుతున్నాయనే ఆరోపణలు వెలువడుతున్నాయి.

స్థానికతపై అడ్డదిడ్డ తిరకాసు..
పుట్టింది ఇక్కడే..కాని స్థానికేతరంటూ తిరస్కరణ..

వైద్య కళాశాలలో ఇప్పటి వరకు రెండు నోటిఫికేషన్‌ల ద్వారా నవోదయ ఏజన్సీ 32 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను నియమాకాలు చేసింది. ఇందులో అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా స్థానికత నిర్ధారణపై స్పష్టత లేకుండా పోయింది. అనేక మంది అభ్యర్థులు పుట్టింది వరంగల్ జిల్లా అయినప్పటికీ సమీప హనుమకొండలో 4వ తరగతి నుంచి 10 తరగతి వరకు చదివి ఉంటే స్థానికేతరులంటూ అనేక మంది ధరఖాస్తులను తిరస్కరించారు. జివో 610, తాజాగా 317 జివో ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడ చదివినా ఆయా ఆరు జిల్లాలో అర్హులుగానే పరిగణించాల్సి ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు హనుమకొండ విద్యా కేంద్రంగా చెప్పొచ్చు. ప్రభుత్వం అనేక మంది విద్యార్థులకు ఈ ఆరు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలో చదువుకొనే అవకాశం కల్పిస్తూ వస్తుంది. అదే తీరులో వేలాది మంది కుటుంబాలు బ్రతకడానికి వరంగల్, హనుమకొండలకు వచ్చి తమ పిల్లలను వివిధ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో చదించారు. వృత్తి విద్యా కోర్సులు, ఉన్నత విద్యను ఇక్కడే కొనసాగించారు. తీరా ఇట్టి నియమాకాలలో అధికారుల అడ్డదిడ్డ నిబంధనలతో వందలాది మంది అభ్యర్థులు అనర్హులుగా పరిగణించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. తాజాగా ఇటీవల 29 విభాగాలలో మరో 180 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. ధరఖాస్తు తీసుకోవడం నుంచి ఎంపిక వరకు పూర్తిగా ఏజన్సీదే నంటూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగాల నియమాకాలపై రూల్ ఆఫ్ రిజర్వేషన్, స్థానికత, మెరిట్, వయోపరిమితి వంటి నిబంధనలను పేర్కొంటూ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. ఏప్రాతిపదకన పోస్టులను ఎంపిక చేస్తారనేది స్పష్టత లేకపోవడంతో అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు.

డీఎస్సీ ద్వారా ఎంపిక చేస్తేనే పారదర్శకత..

ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియమాకాలను జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డీఎస్సీ ద్వారా ఎంపిక చేసినట్లయితే పారదర్శకత ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో వైద్యారోగ్య శాఖ, విద్యా శాఖ పరిధిలోని ఔట్ సోరింగ్ ఉద్యోగాలన్ని డీఎస్సీ ద్వారానే ఎంపిక చేసిన దాఖలాలు ఉన్నాయి. వైద్య విధాన పరిషత్ పరిధిలోని వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న ప్రస్తుత నియమాకాలు ప్రయివేటు ఏజెన్సీకి అప్పగించడం వల్ల నిబంధనలు తుంగలో తొక్కి ఎంపిక చేస్తున్నారని అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏజన్సీ నిర్వాహకులను కొందరు నయానో, బయానోగా మభ్యపెట్టి అనర్హులను నియామకం చేసేలా ఒత్తిడి చేస్తున్నారనే ప్రచారం సాగుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరువ చూపి ఉద్యోగ నియమాకాలను అధికారుల కమిటీ ద్వారా ఎంపిక పారదర్శకంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలని అభ్యర్థులు కోరుతున్నారు.

ఔట్ సోర్సింగ్ నియమాకాల్లో తమ జోక్యం లేదు
డాక్టర్ మోహన్ దాస్, కళాశాల ప్రిన్సిపాల్



కళాశాల, ఆసుపత్రిలో చేపడుతున్న ఔట్ సోర్సింగ్ నియమాకాలలో తమ జో క్యం లేదు. ఈ విద్యా సంవత్సరం ప్రారం భం అయ్యేలా ప్రభుత్వం వేగవంతంగా చర్యలు చేపడుతుంది. ఇప్పటి వరకు 54 ప్రొఫెసర్‌లు, అసోసియేషన్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియమాకాలకై నోటిఫికేషన్ ఇవ్వగా ఇప్పటి వరకు 30 మంది జాయిన్ అయ్యారు. మరో 40 మంది వైద్యులు బదిలీపై కేటాయించారు. 34 మంది జాయిన్ కాగా మరో ఆరుగురు రావాల్సి ఉంది. 14 మంది నర్సింగ్ స్టాఫ్‌ను డిప్యూటిషన్‌ను కోరాం. ఇకపోతే వివిధ విభాగాలలో 180 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పోస్టులు భర్తీ చేస్తే త్వరలోనే ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారభంచడానికి చర్యలు చేపడుతాం. త్వరలో కౌన్సిలింగ్‌లో కేటాయించనున్న 50 మంది మెడికో విద్యార్థులకు బోధనలు అందించడానికి తగిన మౌళిక సదుపాయాల పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియమాకాలపై జిల్లా కలెక్టర్ తుది ఉత్తర్వుల ద్వారానే ఏజెన్సీ అర్హులను ఎంపిక చేయనుంది.

మాజీ ఎంపీటీసీ కుర్సం కన్నయ్య మృతి పార్టీకి తీరని లోటు..

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మొట్ల గూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కుర్సం కన్నయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా మంత్రి సీతక్క కన్నయ్య మృతదేహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ కన్నయ్య మరణ వార్త దిగ్భ్రాంతి కి లోనయ్యానని, కన్నయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. కన్నయ్య మృతి పార్టీకి తీరని లోటని గతంలో ఎంపీటీసీగా పార్టీకి ఎనలేని సేవలు చేశారన్నారు. ఈకా ర్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అ ధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ మండల అధ్యక్షులు పాల దుగు వెంక టకృష్ణ, పలు వురు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.





పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా స్వచ్ఛదనం - పచ్ఛదనం నిర్వహణ..

సీజనల్ వ్యాధుల నివారణకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమ జిల్లా ఇంఛార్జి అధికారి, లేబర్, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య

ములుగు, భూపాలపల్లి జిల్లాలా అధికారులతో స్వచ్ఛదనం-పచ్ఛదనంపై సమీక్ష

నవతెలంగాణ-ములుగు డెస్క్

పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఈ ప్రోగ్రాం ను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమ జిల్లా ఇంఛార్జి అధికారి, లేబర్, ఉపాధి, శిక్షణ శాఖల డైరెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు కలెక్టర్ దివాకర్ టి.ఎస్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, ఐటిడీఏ ఏటూరు నాగారం పిఓ. చిత్రా మిశ్రాలతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆగస్టు 5న స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లాల్లో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ములుగు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ లు వివరించారు. స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామాల వారీగా ఇంచార్జిల నియామకం, ప్రత్యేక బృందాల ఏర్పాటు తదితర అంశాలను ఆయన ఆరా తీశారు. ఈసందర్భంగా జిల్లా ఇంచార్జీ అధికారి క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ , ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని, ఈ లక్ష్యాలతో ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగనిర్ధారణ చేసే సీవీపీ పరీక్ష కిట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీల విషయంలో ముందస్తు ప్రణాళిక చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పాము కాటు తేలుకాటు మందులతో పాటు అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను, వైద్యశాలలను ప్రత్యేక అధికారులు నిత్యం తనిఖీ చేయాలనిన్నారు. ప్రస్తుత సీజన్‌లో నమోదు కానున్న డయోరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వివరాలను ఎప్పటికప్పుడు తెలుపాలని సూచించారు. రెండు జిల్లాలలోని వివిధ శాఖల అధికారులు ఆయా జిల్లా కలెక్టర్లకు సహకరించి అభివృద్ధి సాధించుకోవాలని ఆయన తెలిపారు.జిల్లాల లోని ప్రతి గ్రామంలో స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈసమావేశంలో ములుగు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ములుగు, భూపాలపల్లి జిల్లాల అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతివనం క్రీడాప్రాంగణం

వైకుంఠధామంలను పరిశీలించిన లేబర్ డైరెక్టర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి ఐదు రోజులపాటు చేపట్టిన స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమ జిల్లా ఇంఛార్జి అధికారి ఎస్.క్రిష్ణ ఆదిత్య, లేబర్ డైరెక్టర్, ఉపాధి అండ్ శిక్షణ, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలసి మంగళవారం మండలం లోని చల్వాయి పల్లె ప్రకృతివనం, క్రీడా ప్రాంగణం, వైకుంఠ ధామం లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ఆకర్షణీయమైన మొక్కలను నాటాలన్నారు. వైకుంఠ ధామంలో ఉన్న ఇంకుడు గుంతలోకి వర్షపు నీరు పోయే విధంగా భూమిని స్లోప్ చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ఈకార్యక్ర మంలో ఎంపీడీవో. జవహర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి భారతి, ప్రత్యేకక అధికారి, తదితరులు పాల్గొన్నారు.

30 ఫీట్ల చేరుకున్న పాకాల నీటిమట్టం

నవతెలంగాణ-ఖానాపురం

ఇటీవల కురుస్తున్న వర్షాలతో పాకాల సరస్సు లోకి నీరు చేరి 30 ఫీట్ల అంచున ఉండి అలుగు పోయడానికి ఒక్క అడుగు దూరంలో నిలిచింది. ప్రపంచ పర్యాటక ప్రాంతమైన పాకాల సరస్సు నిండుకుండలా మారడంతో పర్యాటకుల సందడి మొదలైంది. దీంతో స్పందించిన పోలీసులు పాకాల సరస్సు చుట్టు ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. పాకాల మత్తడి సమీపంలో యువకులు సరస్సులోకి దిగకూడదని, సరస్సులో మొసళ్ళు ఉన్నాయని తగు జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిక బోర్డులు సూచించారు. యువకులు సెల్ఫీలు దిగేందుకు ధైర్యం చేసి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పాకాల సరస్సు సమీపంలో నెలకొన్న ప్రకృతి అందాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తగు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

పరకాల పట్టణ ప్రజల అభివృద్ధికి కృషి : చైర్‌పర్సన్ అనిత రామకృష్ణ

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్



పరకాల పట్టణ ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ షో ద అనిత రామకష్ణ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం రెండో రోజులో భాగంగా పట్టణంలోని దామరచెరువు, రాజపేటలోని పంప్ హౌస్ ను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు ,మౌలిక సదుపాయాల కల్పనకు పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని అన్నారు. స్వచ్ఛదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా పట్టణంతో పాటు విలీన గ్రామ ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలను అనునిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే అభివృద్ధి సాధ్యం జరుగుతుందని అన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, కమిషనర్ నరసింహ, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతకం కాదని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎన్‌సీడీపీఓ డాక్టర్ అక్తర్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని యూపీహెచ్ సీలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సుతో పాటు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషులకు నోటిక్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్, స్త్రీలకు సంభందించి రొమ్ము, గర్భాశయ ముఖక్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. 102మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 13 మంది స్త్రీలను, ఒక పురుషుడిని గుర్తించి అదనపు వైద్య చికిత్స కోసం ఎంజీఎంకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడేవారు సరియైన ఆహార నియమాలు, వైద్యుడి సలహాలు పాటించి ఎక్కువకాలంఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. క్యాన్సర్ వ్యాధిని ప్రైమరిలోనే గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందన్నారు.రోగలక్షణాలు కనిపించిన వెంటనే రోగులు వైద్యుడిని సంప్రదించి రోగ నివారణ చర్యలను చేపట్టేందుకు రోగులు సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ విజయరెడ్డి, డాక్టర్ సాయిశ్రీ, డాక్టర్ మానస, డాక్టర్ అనూష, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ఇజ్జగిరి సురేష్, ఫార్మసిస్టులు అజిత, ల్యాబ్ టెక్నీషియన్ జనార్ధన్, హెల్త్ సూపర్ వైజర్లు లచ్చులు, రూతమ్మ, స్టాఫ్‌నర్స్ రేణుక, పుష్పలత, హెల్త్ అసిస్టెంట్లు కందుకూరి సంతోష్, ఇంద్రారెడ్డి, నగేష్, మోసీన్, సాయిబాబు, రవి, ఆశాలు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి

నవతెలంగాణ-శాయంపేట



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ కాలుకు గజ్జ కట్టుకొని, తన గళంతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేసిన మహనీయుడని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరికిళ్ల దేవయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మంగళవారం ఎమ్మార్పీఎస్, బీఎస్ఎస్ ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్, నాయకులు హర్షం కిషన్, గజ్జి రవి, మారపల్లి భాస్కర్, మహిపాల్ పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : పోరాటయోధుడు గద్దర్ ప్రథమ వర్ధంతిని మంగళవారం హనుమకొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి మాట్లాడుతూ పీడిత శ్రామిక వర్గాల విముక్తి కోసం నిత్య చైతన్యంతో తన ఆటపాటలతో ప్రభుత్వాలపై పోరాడిన వీరయోధుడు కనుమరుగయ్యారు. తెలంగాణలో కత్తుల వంతెన మీదకవాతు చేసిన గద్దర్ పీడిత వర్గాల గొంతుకగా నిలిచారన్నారు. విప్లవోద్యమం, దళిత ఉద్యమం, మలిద మలిదశ తెలంగాణ ఉద్యమంలో అగ్గిగలంతో యుద్ధం చేశారన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా పీడిత, తాడిత కులాల వైపు నుంచి అనునిత్యం పోరాడిన గద్దర్‌ను స్మరించుకోవడం మనందరి కర్తవ్యంగా భావించాలన్నారు.

ఆకాష్ ఎన్‌టీహెచ్‌ఈకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గత 35 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఆకాష్ నే షనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ అక్టోబర్ 19 నుండి 27 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ రీజినల్ సేల్స్అండ్‌గ్రోత్ హెడ్ భరత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిభగల పేద, మధ్యతరగతి విద్యార్థులను ఎంతో ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు దేశంలో ఉన్న 315 ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌లలో నిర్వహించనున్నామన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 100 శాతం స్కాలర్షిప్ పొందే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ఐదుగురు అత్యుత్తమ విద్యార్థులకోసం యూఎస్‌ఏ లోని ఫ్లోరిడాలోని కెన్నెడి స్పేస్ సెంటర్ కు ఐదు రోజులు అన్నిఖర్చులు భరిస్తూ పర్యటనకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ పరీక్షకు నిర్ణయ తేదీల్లో విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో ఒక గంట స్లాట్‌ను ఎంచుకోవచ్చునన్నారు.

ఈ పరీక్షలో పాల్గొనే వారు ఆన్‌లైన్ పరీక్షకు చివరి తేదీకి మూడు రోజుల ముందు, ఆఫ్‌లైన్ పరీక్షకు ఏడు రోజుల ముందు రూ.200ల పరీక్ష రుసుంతో ఫారం అందించాలన్నారు. ఆగస్టు 15లోపు నమోదు చేసుకుంటే రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం తగ్గింపు పొం దవచ్చు అని తెలిపారు.

ఎర్రబెల్లి జెడ్పీహెచ్ఎస్‌కు మైక్‌సెట్ బహుకరణ

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్



వేలేరు మండలంలోని ఎర్రబెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇదే గ్రామానికి చెందిన నర్సంపేటలో డీఈగా పనిచేస్తున్న నాగెల్లి సదానందం, కుమారుడు నవనీత్, కుమార్తె అక్షయలతో కలిసి రూ. 16500లు విలువైన మైక్‌సెట్‌ను మంగళవారం బహుకరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మొగిలిచెర్ల చంద్రమౌళి, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్లపల్లి మంజుల, ఉపాధ్యాయులు సదానందం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో వనమహోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్



వేలేరు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎ.సురేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం, వనమహోత్సవం కార్యక్రమాన్ని పోలీస్ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచన మేరకు పోలీస్‌స్టేషన్ ఆవరణలో 30 మొక్కలు నాటినట్లు తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించిన జి.సునీల్ బదిలీపై కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్ల బహుకరణ

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్



ఐనవోలు మండలంలోని పంథిని ప్రభుత్వ పాఠశాలలో ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నవిషయాన్ని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు దృష్టికి తీసుకువెళ్లగా ఇచ్చిన హామీమేరకు మంగళవారం ఫ్యాన్లు పాఠశాలకు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మడూరి మల్లేశంతో పంపించగా ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

మెపా మండల అధ్యక్షులుగా శ్రీనివాస్

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్



మెపా కమలాపూర్ మండల అధ్యక్షుడిగా మౌటం శ్రీనివాసును ఎన్నిక చేసినట్లు మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మెపా రాష్ట్ర,జిల్లా ,మండల నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ జాతి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి,నీరటి రాజు, రావుల రాణా ప్రతాప్, మౌటం సుభాష్, జయ శంకర్,పిట్టల రవి,శ్రీనివాస్, కుమార స్వామి, తిరుపతి భిక్షపతి,చిరంజీవి,సాంబ మూర్తి ,సుధాకర్ రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారి సమాజంలో ప్రజలపై బహుముఖ దోపిడి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పెట్టుబడిదారి సమాజంలో ప్రజలపై బహుముఖ దోపిడీ సాగుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ అన్నారు సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగ ళవారం దర్గా కాజీపేట కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న రెండవ రోజు తరగతుల్లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ 'దోపిడి దోపిడి పద్ధతులు-పరిష్కార మార్గాలు' తరగతుల్లో బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారుల లక్ష్యం లాభాలు గడించడమేనని లాభాల కోసం ఎలాంటి నీచమైన వ్యాపారం చేయడానికైనా బరితెగి స్తారని అందుకు పాలకవర్గాలు పెట్టుబడిదారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాయన్నారు. పెట్టుబడిదారులకు లాభాలు రావటానికి ప్రధానంగా కార్మిక శ్రామికశక్తేనని అబ్బాస్ తన ఉపన్యాసంలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధా నాన్ని కాదని నరేంద్రమోడీ 12గంటల పని విధా నాన్ని చట్టబద్ధం చేశాడని, కార్మికులుపోరాడి సాధిం చుకున్న హక్కులను కాలరాసి పెట్టుబడుదారులకు అనుకూలమైన చట్టాలని పార్లమెంట్‌లో చేశాడన్నా రు. గడిచిన 15ఏళ్లలో రూ.16లక్షల కోట్లను పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెట్టాడని అన్నారు.

2024 -25 బడ్జెట్లో రూ.8 లక్షల కోట్ల రాయితీలు, సబ్సిడీలను వివిధరూపాల్లో పెట్టుబడిదారులకి అవకాశాలు కల్పించాడన్నారు. ఇలాంటి కేంద్ర ప్రభుత్వ బీజేపీ పాలన రైతులు, కార్మికులకు దేశ ప్రజానికానికి తీవ్రమైనటువంటి నష్టంకలిగిస్తుందన్నారు. పెట్టుబడిదారి విధానాన్ని దేశ ప్రజల అవసరాల కోసం కాకుండా అంబానీ, అదానీ లాంటి అపర కుబేరులకు ఈ దేశ సంపదని కట్టబెట్టి నరేంద్ర మోడీ రాజకీయాలు చేస్తున్నాడన్నారు. ఈ దేశంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, మేధావులు, అభ్యుదయవాదులు , వామపక్ష వాదులు ప్రజలను దోచుకునేటువంటి దోపిడి పద్ధతులపై తిరగబడాలన్నారు. ఢిల్లీలో జరిగినటువంటి రైతాంగ పోరాటాలవంటివి మరిన్ని ప్రజా ప్రతిఘటన పోరాటాలకు ప్రజలు సంసిద్ధం కావాలని అబ్బాస్ పిలుపునిచ్చారు.

ఈ దోపిడీ పాలన పోనంతకాలం కష్టజీవులు నష్టపోతారని శ్రామికవర్గం అంతా ఐక్యమై పోరాటాలకు నడుంబిగించాలని కోరారు. ప్రధానంగా యువత నిరుద్యోగంతో సతమతమవడా నికి గల కారణం మోడీ విధానాలేనని యువతరం అర్థం చేసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న లక్షల ఖాళీ పోస్టులను భర్తీచేయాలని, ఉద్యమాలు నిర్మించాలని యువతరాన్ని కోరారు.

ఈ శిక్షణ తరగతుల్లో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, వర్గసభ్యులు ఎస్.వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ (ఎం) జిల్లా, మండల శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

చీపురుపట్టి.... రోడ్లు ఊడ్చిన ఎమ్మెల్యే జీఎస్‌ఆర్

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 5 నుండి 9 వరకు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి శాయంపేట బస్టాండ్ సెంటర్‌లో చీపురు పట్టి రోడ్లను ఊడ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో చీపుర్లు పట్టి ఫోటోలు దిగడమే కాకుండా, స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, సోషల్ వర్కర్లు, మహిళలు, యువకులు భాగస్వాములై తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

చెట్లతోనే కాలుష్య నియంత్రణ

చెట్లతోనే కాలుష్య నియంత్రణ జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమంలోభాగంగా మంగళవారం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలను నాటారు.



ఈ కార్యక్రమాల్లో డిపిఓ రమాకాంత్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ భాగ్యలక్ష్మి, తహశీల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్, ఎంఆర్ఐ శరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు బాసాని చంద్రప్రకాష్, పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చల్లా చక్రపాణి, ప్రకాష్‌రెడ్డి, కృష్ణమూర్తి, రఫీ,రవి, రాజేందర్, రాజు, కట్టయ్య, రవీందర్, సదయ్య, భాస్కర్, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పొట్టకొడుతున్న కేయూ అధికారులు

- సమస్యలపై మాట్లాడిన విద్యార్థులను బెదిరిస్తున్న రిజిస్ట్రార్
- కేయూకు రెగ్యులర్ వీసీని నియమించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీ విద్యార్థుల పొట్ట కొడుతున్నారని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో బాయ్స్ కామన్‌మెస్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించాలని రిజిస్ట్రార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ యూనివర్సిటీ బాయ్స్ కామన్ మెస్‌లో ఉదయం 9 గంటలకే టిఫిన్, మధ్యాహ్నం 1.30 గంటలకే భోజనం, రాత్రి 9 గంటల వరకే అన్నం అయిపోతుందన్నారు. ఈసమస్యలను గతంలో యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోలేదన్నారు యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి యూనివర్సిటీలో ఇప్పుడు జరిగే సమస్యలపై మాట్లాడితే విద్యార్థులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ ఏం చేస్తా రో చేసుకోండి ? అంటూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలనాయకులను బెదిరిస్తున్నారన్నారు. పరిశుభ్ర వాతావరణంతో విద్యార్థులకు విష జ్వరాలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థుల నుండి రావాల్సిన మెస్ బిల్లులు హాస్టల్ ఫీజులు పెద్ద మొత్తంలో పెంచి వసూలు చేస్తూ వారికి కావలసిన సౌకర్యాలు యూనివర్సిటీ అధికారులు కల్పించడం లేదన్నారు.

కాకతీయ యూనివర్సిటీ కి రెగ్యులర్ వీసీ నీ నియ మించి యూనివర్సిటీలో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల న్నారు. లేదంటే యూనివర్సిటీ విద్యార్థుల తరఫున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పురుషోత్తం, సాయికుమార్, సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, ప్రణయ్ మాసాని, ప్రదీప్ వేణు, పధ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. పోలీస్ పరిపాలన విభాగం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూల వేసి నివాళులు అర్పించారు. ఈ అధికారులు సిబ్బంది ఉదేశించి అదనపు డీసీపీ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు. నివాళులు అర్పించినవారిలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, డేవిడ్ రాజు, పరిపాలన విభాగం ఎఓ రామకృష్ణతో పాటు ఆర్ఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, పరిపాలన విభాగం, ఇతర పోలీస్ సిబ్బంది, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు వున్నారు.

యువతిని మోసం చేసిన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-దామెర

పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువతిని ప్రేమించానని మోసం చేసిన గౌని శ్రీకాంత్‌పై సదరు యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పొన్నం పూజలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్న ప్రభాకర్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరభద్ర స్వామి మాలధారణ చేసి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వృథాగా పోతున్న మున్సిపాలిటీ నీరు

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్



మున్సిపాలిటీ నీళ్ల రాక వెంకటేశ్వరకాలనీ, సప్తగిరి కాలనీ, జోహార్ కాలనీకి చుట్టుపక్కల కాలనీలు తీవ్రఇబ్బంది పడుతున్నాయి. పైపులు పగిలి పోయి వాటర్ లీకేజ్ అయినా పట్టించుకుని వాటిని మరమ్మతు చేసే అధికారి లేరు. వడ్డేపల్లి చర్చి దగ్గర పెట్రోల్ పంప్ ఎదురుగా 100 ఫీట్ రోడ్డు మీది నుండి గత వారం రోజుల నుండి మున్సిపాలిటీ నీరువరుదలా పారుతుండడంతో ఇటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇదేదారి నుండి వెళ్లే మున్సిపాలిటీ అధికారులు చూస్తూ వెళుతున్నారు తప్ప దీనికి తగిన పరిష్కారం చూపడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు ఇట్టి లీకేజీ పై స్పందించి మరమ్మతులు చేయాల స్థానికులు కోరుతున్నారు.

పీఏసీఎస్ మాజీ చైర్మన్‌కు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్



హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీని యర్ నాయకులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసిన ఎమ్మెల్యే నాగరాజు వారి నివాసానికి వెళ్లి అతన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్‌లు జోరుకపూల, చిత్ర సుమలత విజయ్, హనుమకొండ జిల్లాకిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మండల నాయకులు గొర్రె కిరణ్, తోకల భగవాన్ రెడ్డి, జాడిగాంధీ, గ్రామస్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి : సీఐ

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించి మొక్కలు నాటాలని మడికొండ సీఐ ప్రతాప్ అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారు, అనంతరం పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించి అనారోగ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యుత్తమైనది

న్యూఢిల్లీ సీనియర్ ఇంటర్నేషనల్ జర్నలిస్ట్ ఎస్.వెంకట్‌నారాయణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యుత్తమమైనదని న్యూఢిల్లీ సీనియర్ ఇంటర్నేషనల్ జర్నలిస్ట్ ఎస్. వెంకట్ నారాయణ్ అన్నారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్ డాక్టర్ కే. జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కే.జయశంకర్ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "డాక్టర్ కే. జయశంకర్ 12 వ ఎండోమెంట్ లెక్చర్" కార్యక్రమంలో "ఫెడరలిజం ఇన్ ఇండియా" అనే అంశం పై స్మారక ఉపన్యాసం చేసారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, సుకుమారి, డాక్టర్ చిర్రా రాజు, పుల్లూరి సుధాకర్, అనిత రెడ్డి డాక్టర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అ ఈ కార్యక్రమంలో పీఆర్ఓ డాక్టర్ పృథ్వీరాజు వల్లాల, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, డాక్టర్ జయశంకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గద్దర్ లేని లోటు ఎవరూ తీర్చలేరు

రైతు స్వరాజ్య వేదిక నాయకులు సమ్మయ్య

నవతెలంగాణ -భూపాలపల్లి డెస్క్

ప్రజా కవి, వాగ్గేయకారుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ లేని లోటు దేశంలో ఎవరూ భర్తీ చేయలేరని జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ని బాతాల రాజు భవన్‌లో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం(టిఎస్‌యుఎస్) భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీడీఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య తెలంగాణ కోసం నిరంతరం కృషి చేసిన మహా మనిషి గద్దర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్య తెలంగాణతో పాటు, భారత దేశంలో మతోన్మాద పార్టీలను ఓడించి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యంగా నిస్వార్థ పూరితంగా ప్రజల పక్షాన పోరాడారని కొనియాడారు. అనంతరం తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ సింగరేణిలో ఓపెన్ కాస్ట్ లేని తెలంగాణ కావాలని ఆకాంక్షించిన గద్దర్ మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దాసరి రమేష్, అయిత బాబు, మల్లేష్, టీఎస్‌యుఎస్ నాయకులు కాసర్ల ప్రసాద్ రెడ్డి , ఏ రెంట్ శ్రీధర్, రైతు స్వరాజ వేదిక జిల్లా నాయకులు చల్లగురుగుల సంజీవ్, జయశంకర్, వెంకటేష్, మధుకర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గద్దర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయ సాధనకు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన గద్దర్ ప్రథమ వర్ధంతి సభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు పట్టణంలోని జయశంకర్ సర్కిల్ నుండి భారత్ ఫంక్షన్ హాల్ వరకు సాగిన ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటుచేసిన గద్దర్ చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించి ఎమ్మెల్యే మాట్లాడారు. కత్తుల వంతెన మీద కవాతు చేసిన గద్దర్ పీడిత వర్గాల గొంతుకగా నిలిచారని అన్నారు. పాటనే అస్త్రంగా చేసుకొని ప్రజా ఉద్యమాల్లో సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించారని గుర్తు చేశారు. విప్లవోద్యమం, దళితోద్యమం, మలిదశ తెలంగాణోద్యమంలో అగ్గిగళంతో యుద్ధం చేశారని అన్నారు.గద్దరన్నను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని అన్నారు. గద్దర్ మొదటి వర్ధంతి నిర్వహణ కమిటీ సభ్యులు గాజర్ల అశోక్, అజ్మీర జంపన్న, ముద్దమల్ల భార్గవ్, కుంభం రమేష్,అన్నయ్య శ్రీరాములు, శివరాజ్, పైడిపల్లి రమేష్, ముంజల రవీందర్, భూమయ్య చంద్రయ్య బండి, సుదర్శన్, పుట్టపాక తిరుపతి, భూంపల్లి రాజు, కుమ్మరి అశోక్, పూల శ్యామ్, గడ్డం కొమురయ్య మధు, శారద, రేణుకా, రమేష్, ఉమా, బాలాజీ, సంపత్, హైదర్ ఎస్‌కె పాషా, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారత్ ఫంక్షన్ హాల్‌లో భూపాలపల్లి పట్టణం మండలంకు సంబంధించిన ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు పేద ప్రజల అభివృద్ధి కోసం పాడుతున్నారని అన్నారు. పేదల కోసం ఇందిమ్మ ఇండ్లు యువకుల కోసం జాబ్ క్యాలెండర్, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పీసీసీ సభ్యులు చెల్లూరి మధు, కౌన్సిలర్లు శిరుప అనిల్, ముంజాల రవీందర్, సజ్జనపు స్వామి, దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, రామచంద్రయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి పాపయ్య పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ బైరగాని లక్ష్మి ఆధ్వ ర్యంలో తల్లిపాల వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతను వాటి ప్రాముఖ్యతను బాలింతలకు వివరించారు. తల్లిపాల ఆవశ్యకతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి తెలిపారు. అంగన్‌వాడీ ఆయా జయ లక్ష్మి, బాలింతలు, మహిళలు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దతూండ్లలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలం లోని పెద్దతూండ్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు అంగన్‌వాడీ టీచర్లు నిర్వహించారు. తల్లి పాల ప్రాముఖ్యతపై వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టిస్తే రోగనిరోధక శక్తిని పెంపొం దిస్తాయన్నారు. పుట్టిన బిడ్డకు 6నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే ఇతర ద్రవపదార్థాలు ఇవ్వరాదన్నారు. అనంతరం డబ్బా పాలు వద్దు... అమ్మ పాలు ముద్దు అనే నినాదంతో ర్యాలీలు నిర్వహించారు. కార్యదర్శి సతీష్, అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, సౌజన్య రమా, భారతి, రజిత, ఆయాలు, ఆశాలు పాల్గొన్నారు.



'తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం'


నవతెలంగాణ-మహదేవపూర్

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అని అంగన్‌వాడీ సూపర్వైజర్ నాగరాణి అన్నారు. మండలంలోని ఎడపల్లి గ్రామంలో మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి రాధిక ఆదేశాల మేరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆరు నెలల బాబుకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వీసీ రమేష్, ఉపాధ్యాయులు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ఉచిత కంటి శిబిరం విజయవంతం

ఆర్ఎంపీ బానోతు నరేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తన తల్లి బానోతు స్వరూప తొమ్మిదవ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం ఏర్పాటుచేసిన ఉచిత కంటి శిబిర విజయవంతం అయినట్లు ఆర్ఎంపీ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ... భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరి రామయ్యపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సుమారు వంద మందికి పైగా ప్రజలు పాల్గొన్నారన్నారు. ఇందులో 30మంది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటనారాయణ, బి సంపత్‌రావు, ఎన్ రవీందర్‌రావు, రామారావు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

'అమరుల ఆయశ సాధనకు పాటుపడాలి'

నవతెలంగాణ-చిట్యాల

అమరుల త్యాగాల ఆశయ సాధన కోసం యువత పాటుపడాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త కొత్తపెల్లి జయశంకర్ జయంతి, ప్రత్యేక తెలంగాణ సాధనే ధ్యేయంగా ఉద్యమాలు నడిపిన యుద్దనౌక గద్దర్ మొదటి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శిపుల్ల మల్లయ్య, సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ ఇద్దరు మహనీయులు ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్ రాజేందర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగంధర్, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, మండల నాయకులు పాముకుంట్ల చందరు కట్కూరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి 'జయశంకర్'

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగు పడతాయని, రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేస నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్

: మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకట్రాణి

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని మున్సిపల్ చైర్‌పర్సన్ సిగ్గం వెంకట్రాణి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో అలుపెరగని పోరాటాలు చేసి జైలు జీవితం గడిపారని, ఆయన కృషి ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని కొనియాడారు. ఆయన లేని లోటు తెలంగాణ సమాజానికి తీరని లోటు అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**
- **ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య**
- **కలెక్టర్ రాహుల్ శర్మ**

నవతెలంగాణ-గణపురం



పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిశుభ్రత పాటించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో స్వచ్ఛదనం పచ్చదనం ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలకు ముగ్గులు పోసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. 5వ తేది నుండి ఈ నెల 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునేలా రోజు వారి కార్యచరణ ప్రకారం అధికారులు అన్ని మండలాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఇంటి కనీసం 6 మొక్కలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకులను శుభ్రపరచాలని క్లోరోస్కోప్ ద్వారా తాగునీటి పరీక్షలు చేసి శుద్ధి తాగునీరు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మొక్కలు నాటేందుకు నిధులు వెచ్చిస్తున్నామని, నిధులు దుర్వినియోగం కాకుండా మొక్కల సంరక్షణ చేపట్టాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు మారుమూల ప్రాంతాల్లో పర్యటించి కార్యక్రమాన్ని పరిశీలించాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. మంచి నీటి ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు మంచినీటి పరీక్షలు నిర్వహిస్తూ నీరు. కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మండల స్పెషల్ ఆఫీసర్ నరేష్ ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి సొసైటీ చైర్మన్లు గండ్ర సత్యనారాయణరెడ్డి, కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ రజిత రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ అశోక్, నాయకులు కొత్త వెంకన్న పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, ఏపీఓ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రవణ్‌కుమార్, నవ్య రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో 'స్వచ్ఛదనం- పచ్చదనం'

మల్హర్‌రావు : స్వచ్ఛదనం పచ్చదనం' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నేపథ్యంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీడీఓ శ్యామ్ సుందర్, తహసీల్దార్ రవికుమార్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు, డ్రైనేజీల్లో చెత్త,చెదారం తొలగించి సీజనల్ వ్యాధులు రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈగలు,దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేపట్టారు.



స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భావజాలానికి సంబంధించిన పాటలపై పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డీపీఆర్ఓ, విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ శాఖల ప్రగతిపై స్టాళ్లను ఏర్పాటు చేయాలని డీఆర్డీఓను ఆదేశించారు. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని ఆర్డిఓ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అతిధులకు షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి. ప్రశంసా పత్రాల జారికి అధికారులు 10వ తేదీ వరకు జాబితాను అందచేయాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మాహోజ్ఞాని 'జయశంకర్'









నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన ఉద్యమకారుడు, తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి వినిపించిన మహాజ్ఞాని ప్రొఫెసర్ జయశంకర్ అని ఎంపీడీఓ శ్యామ్ సుందర్ అన్నారు. జయశంకర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీఓ విక్రమ్ కుమార్, ఎంపీడీఓ సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో...

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ విజయదేవి ఆదేశాల మేరకు మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ అధ్యాపకులు నరేందర్, ప్రవీణ్, వెంకటరెడ్డి, కరుణాకర్, స్వరూపరాణి, రమేష్, నరేష్, భరత్ రెడ్డి, జైపాల్, రవి కళాశాల సిబ్బంది రవి, కిరణ్ షబ్బీర్ పాల్గొన్నారు.

కేటీపీపీలో జయశంకర్ జయంతి

గణపురం : కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో సర్వీస్ బిల్డింగ్‌లో చీఫ్ ఇంజినీర్ ముస్త్యాల సిద్ధయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడన్నారు. అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజినీర్లు, డివిజనల్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఇంజినీర్ అసోసియేషన్ నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో...

గణపురం : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ పాలకుడు ఆదిముల మురళి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి జయశంకర్ అన్నారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎన్ఏఎస్ అచీవ్మెంట్ సర్వే ముగింపు సమావేశంలో పాల్గొన్న చల్లగరిగ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రెడ్డి, చిట్యాల ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, రిసోర్స్ పర్సన్ కుసునపు కిరణ్, న్యాస్ కోర్స్ డైరెక్టర్ చిలకమర్రి సదానందం, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి, గోవింద సత్యనారాయణ, తిరుపతయ్య, చిట్యాల మండలంలో ఉన్న వివిధ కాంప్లెక్స్‌లలో ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సీఆర్పీలు ఏ రాజు, డి రాజు, బి తిరుపతి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ చంద్రపల్కల ప్రసాద్ మాట్లాడుతూ.. జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్తగా తెలంగాణ ఆశయ సాధనలో తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. అధ్యాపకులు సమ్మయ్య, సదాశివ్, సంధ్య, శ్వేత, నాగలక్ష్మి, శైలజ పోచయ్య, పిన్నయ్య నాన్ టీచంగ్ స్టాఫ్ లక్ష్మణ్, రాజయ్య పాల్గన్నారు.

ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో...

మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జయశంకర్ సర్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవ రెడ్డి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్, అనిల్‌కుమార్ నాయక్, సతీష్ రెడ్డి, చంద్రకల, యాదగిరి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం(టఫ్) రాష్ట్ర నాయకులు ఆయూబొద్దీన్, 1969 ఉద్యమ నాయకులు వామన్ రావు, ఉద్యమ నాయకులు ఆన్కారి ప్రభాకర్, జాగృతి మహేష్, అక్రమొద్దిన్, జనగామ పోచం, నలబూగ ధర్మయ్య, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకు ఆధ్వర్యంలో...

ప్రత్యేక రాష్ట్ర సాధనే ధ్యేయంగా జీవితాంతం గడిపిన ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతి పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మహదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. డైరెక్టర్స్ చీర్ల తిరుపతి రెడ్డి, దాసరి సమ్మయ్య,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కోట రాజ బాపు, మాజీ మండల అధ్యక్షులు చిన్నన్న, సీతఊట రాజాబాపు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో...

మహదేవపూర్ మండల కేంద్రంలో స్పెషల్ అధికారి వీరభద్ర ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయం తిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ రాణి బాయ్ ఎంపీడీవో కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సూరారంలో ప్రత్యేక అధికారి ఎం ప్రసాద్, రాపల్లి కోట, ఎనకపల్లి ప్రత్యేక అధికారి రవికుమార్, అంబటిపల్లి, పెద్దంపేట ప్రత్యేక అధికారి పి సమ్మయ్య ఎల్కేశవంలో ప్రత్యేక అధికారి కే వెంకటేశ్వర్లు బొమ్మపూర్ బ్రాహ్మణపల్లిలో ప్రత్యేక అధికారి కృష్ణ కుదురుపల్లి, ఎడపల్లిలో ప్రత్యేక అధికారి రవీందర్ అన్నారం సెంటర్‌పల్లిలో ప్రత్యేక అధికారి ఎం ప్రభావతి, కాళేశ్వరంలో ప్రత్యేక అధికారి తహసీల్దార్ రాథోడ్, మద్దులపల్లి పలుగులలో ప్రత్యేక అధికారి సిరీస్ ఆధ్వర్యంలో, ఆయా గ్రామపంచాయతీలో సమైక్య మహిళా సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జయశంకర్ జయంతని నిర్వహించారు.

'ఉపాధ్యాయులకు శిక్షణ'




నవతెలంగాణ-గణపురం

మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జిల్లా ఉన్నత పాఠశాల చెల్పూరులో రెండు రోజులపాటు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష పై శిక్షణా ఇచ్చినట్లు నోడల్ ఆఫీసర్ ఊరుకొండ ఉప్పలయ్య చెల్పూర్ జిల్లా ఉన్నత ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు న్యాస్ పరీక్ష కోసం సంసిద్ధత చేయడం ద్వారా వారిలో అభ్యసనా సామర్థ్యాలు మెరుగు పడతాయన్నారు భాషా సామర్థ్యాలకు అనుగుణంగా విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు మెరుగుపరచి జాతీయ స్థాయిలో తెలంగాణకు, రాష్ట్రంలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. తెలుగు పై మండల రిసోర్స్ పర్సన్ దాసరి చంద్రమౌళి, ఆంగ్లం పై కృష్ణమూర్తి, పరిసరాల విజ్ఞానం పై జలేందర్, గణితంపై యుగంధర్ మండల ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చారు. ఉపాధ్యాయులు విజయభాస్కర్, సుధాకర్, రాజ్‌కుమార్, కష్ణమూర్తి, రవి, కిరణ్, రమాదేవి, దేవేంద్ర, స్వర్ణలత, పద్మరేఖ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్‌పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న జాతీయ సాధన సర్వే-2024 శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లావిద్యాధికారి రాజేందర్ సందర్శించారు. విద్యార్థులలో అభ్యాసనా సామర్థ్యాలు ఆశించిన ఫలితాలు రావాలని అన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి దేవానాయక్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్, రాజగోపాల్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయులు మడక మధు, సీఆర్పీ మహేష్ తదితరులు ఉన్నారు. అంతకుముందు పాఠశాల సందర్శించి విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో టెండర్ల నిర్వహణ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం వివిధ రకాల టెండర్లు నిర్వహించారు. బొమ్మలు, గాజులు మనియార్ షాప్ నెంబర్-3 రూ.8,20,000, టెంకాయలు పూజ సామాగ్రి అమ్ముకొను హక్కునకు రూ.22,00,000, బొమ్మలు-గాజులు అమ్ముకొను షాప్ నెంబర్-5 రూ.9,52,350,, పూలు-పూల దండలు అమ్ముకొను హక్కు రూ.8,19,000, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కునకు రూ. 12,11,000, అమ్మవార్ల చీరలు, శేష వస్త్రాలు పోగు చేసుకునే హక్కు నకు రూ.2,75,000తోపాటు11 రకాల షాపుల టెండర్లు నిర్వహించారు. ఇందులో 6 రకాల టెండర్లకు గాను సరైన పాట రావడంతో ఆమోదించారు. ఈటెండర్ల పై గత సంవత్సరం రూ.56,26,116 రాగా ఈసారి 2024 -25 కు గాను రూ.62,77,350 ఆదాయం వచ్చింది. ఈ టెండర్లలో అలయ ఈవో ఏ మారుతి, పర్యవేక్షణ అధికారి అనిల్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ బి శ్రీనివాస్, టెండర్ దారులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ జీవితం యువతకు ఆదర్శం

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి కలెక్టర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనకై తొలి, మలిదశ ఉద్యమంలో ఆయన పాత్ర చాలా కీలకమని, ఆయన జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని, తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన కన్న కలల దిశగా జిల్లా అభివృద్ధికి అధికారులందరు అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ కొమురయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించిన ఆర్డీవో

నవతెలంగాణ-జనగామ డెస్క్



జఫర్‌గడ్ మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్‌కి వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. సోమవారం పచ్చదనం-పరిశుభ్రతలో భాగంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యార్థులతో కలిసి ర్యాలీ తీస్తుండగా బురదమయంగా మారిన రోడ్డును చూసి వెంటనే ఆర్డీవోకు రోడ్డు పరిస్థితి ఇలా ఎందుకు అయిందని వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మంగళవారం ఆర్డీఓ రోడ్డు పరిశీలించి. అభ్యంతరం చేస్తున్న వ్యక్తితో మాట్లాడి ప్రజల సౌకర్యార్థం 20 పీట్ల రోడ్డు నిర్మిస్తున్నట్టు తెలియజేశారు. రోడ్డుకు రూ.5 లక్షల అభివృద్ధి పనులు ఉన్నట్టు తెలియజేశారు. ప్రజల సహకారంతో రోడ్డు మరమ్మతులు అభివద్ధి పనులు చేయనట్టు తెలియజేశారు. ప్రజల సౌకర్యం కోసం పట్టా భూములైన వాటిగుండా రోడ్డు వేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శంకరయ్య, ఎస్సై రామ్‌చరణ్, డీప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీవో సుమన్, సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

నేడు భవిత కేంద్రంలో ప్రత్యేక గుర్తింపు శిబిరం

- జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సర్వ శిక్ష అభియాన్ హైదరాబాద్, ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యాను ఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 7న భవిత కేంద్రం (ఎంఆర్సి జనగామ)లో దివ్యాంగుల కొరకు ప్రత్యేకగుర్తింపు సిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము మంగళవారం తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు దివ్యాంగులను పరీక్షించి ఉపకరణాల అవసరమున్న వారిని గుర్తించి, వారికి ఉచితంగా ఉపకరణాలను మరొక శిబిరంలో అందజేస్తారని పేర్కొన్నారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఆదాయ ధ్రువీకరణ పత్రం/రేషన్ కార్డు జిరాక్స్ కాపీ, సదరం సర్టిఫికెట్ (అంగవైకల్యం 40 కన్నా ఎక్కువ ఉండాలి), సదరం సర్టిఫికెట్ లేని వారు ప్రభుత్వ వైద్యుని దగ్గర సర్టిఫికెట్ పొంది దానిపై మండలం నోడల్ అధికారి / ప్రధానోపాధ్యాయుల ద్వారా ధ్రువీకరించుకోవాలని, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు (వైకల్యం కనిపించే విధంగా చూసుకోవాలని) సూచించారు. ఈ శిబిరానికి 18 ఏళ్లలోపు వయసు గల దివ్యాంగులు మాత్రమే అర్హులని, ఈ క్యాంపుకు సంబంధించిన వివరాల కొరకు జిల్లా కో-ఆర్డినేటర్ బి.నరసింహారావు 9885159906 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

మంత్రి పొంగులేటిని కలిసిన కిరణ్‌కుమార్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం కాంగ్రెస్ యువజన రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లా మంత్రిగా అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కిరణ్ కుమార్ గౌడ్ మంత్రిని కోరారు.

సమకాలీన జీవితాలకు దర్పణం కవిత్వం

నవతెలంగాణ-జనగామ డెస్క్



సమకాలీన జీవితాలకు కవిత్వం దర్పణం పడుతుందని వరంగల్ పూర్వ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వరరావు అన్నారు. నర్మెట మండలం మచ్చుపహాడ్ గ్రామంలో మంగళవారం శ్రీకరాదుల వెంకటరెడ్డి ఆర్ట్స్ ఫౌండేషన్ సంస్థ అధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి, గాయని అరుణ కీర్తి పతాక రచించిన బతుకు సంతకం పుస్తకం ఆవిష్కరించి ప్రసంగించారు. ఆయుర్వేద వైద్య నిపుణులు, డాక్టర్ ఎ.సమ్మి రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో రాజేశ్వరరావు మాట్లాడుతూ అరుణ కీర్తి పతాక కవయిత్రి రాసిన కవిత్వం సమాజంలో అసమానతలను అద్దంపడుతుందన్నారు. నాన్న వెంకటరెడ్డి తాను నమ్మిన సిద్ధాంతాల కోసం భావజాల వ్యాప్తికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచ శాంతి పండుగ వ్యవస్థాపకులు, ప్రముఖ కవి మహమ్మద్ సిరాజుద్దీన్ పుస్తక సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి మల్లికార్జున రావు, అడ్వకేట్ సౌమిత్రి లక్ష్మీనాచార్యులు, సంస్థ ప్రధాన కార్యదర్శి గంకిడిమల్లారెడ్డి, కవి, గాయకులు కరాదుల జనతా ప్రభంజన్‌రెడ్డి, భార్గవ రామ్ రెడ్డి, కవులు కళాకారుల ఐక్యవేదిక జి.కృష్ణ, లగిశెట్టి ప్రభాకర్, అయిలా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్, రవీందర్‌రావులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ డైరెక్టర్ తండ్రికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మన్‌గౌడ్ తండ్రి వేముల రామస్వామి బ్రెయిన్ స్ట్రోక్‌తో జనగామ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని తెలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యం చెప్పారు. వీరి వెంట మాజీ జిల్లా రైతు కో-ఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, కట్కూర్ మాజీ సర్పంచ్ ముసిని సునీతరాజులు ఉన్నారు.

గ్రామాల్లో చురుకుగా స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ-బచ్చన్నపేట

గ్రామాల్లో చురుకుగా స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం రెండవ రోజు దిగ్విజయంగా కొనసాగుతుంది. మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరిస్తూ వారి ఇంటి ఆవరణలోని చెత్తను తొలగించి వారికి సూచనలు చేస్తున్నారు. ఇలా అయితేనే ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అలాగే తోటి కుటుంబాలకు మీరు ఆదర్శంగా నిలుస్తారని తెలుపుతున్నారు. మంగళవారం మండలంలోని గోపాల్ నగర్ చినరామచర్ల గ్రామాలలో విస్తతంగా స్వచ్ఛతనం కార్యక్రమం కొనసాగింది.

అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-జనగామ డెస్క్

జఫర్‌గడ్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డేగూడెం 6వ అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవా లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ టి.అనిత మాట్లాడుతూ పుట్టిన గంటలోపే పిల్లలకు తల్లిపాలను పట్టించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి కార్యకర్త తాటికాయల రాజేశ్వరి, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రతిరోజు మంచినీరు అందించాలి : ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ



జనగామ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు ప్రతిరోజు మంచినీటిని సరఫరా చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జనగామ పట్టణ సమీపంలోని చిటకోడూర్ రిజర్వాయర్ లోని నీటితోపాటు మంచినీటి శుద్ధి ప్లాంటును అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ప్రజలకు మంచినీటి కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అధికారులు నీటి సరఫరాను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ల లీకేజీలు, ట్యాంకుల రిపేర్లు తదితర అంశాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'అమ్మ ఆదర్శకమిటీ'లకే బడి శుభ్రత బాధ్యత

- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- తీరనున్న స్కావెంజర్ల సమస్య



నవతెలంగాణ-జనగామ

సర్కారు బడుల బలోపేతం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మౌలిక వసతుల కోసం అమ్మఆదర్శ కమిటీలకు బాధ్యతలు అప్పజెప్పగా.. తాజాగా ఆయా పాఠశాలల్లో పరిశుభ్రత బాధ్యతలు సైతం వారికే అప్పగిస్తూ విద్యాశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సర్కారు బడుల్లో స్కావెంజర్లు లేక అపరిశుభ్రత నెలకొంటుంది. బడులను ఆయా గ్రామాల్లోని పారిశుధ్య కార్మికుల ద్వారా అప్పుడప్పుడు శుభ్రం చేయిస్తున్నారు. కొన్నిచోట్ల ఉపాధ్యాయులే సొంత డబ్బుతో పాఠశాలలను శుభ్రపరిచేలా చూస్తుండగా, మరికొన్ని బడుల్లో విద్యార్థులే పరిశుభ్రత చర్యలు చేపడుతున్నారు. గత కొన్ని నెలలుగా పాఠశాలల్లో స్కావెంజర్లు లేకపోవడంతో బడులు అపరిశుభ్రంగా మారుతున్నాయి. ఎట్టకేలకు ఈ సమస్యకు పరిష్కారం లభించింది. జనగామ జిల్లాలో మొత్తం 508 ప్రభుత్వ పాఠశాలలుఉన్నాయి.వీటిలో ప్రాథమిక పాఠశాలలు 341,ప్రాథమికోన్నత పాఠశాలల్లో 64, హైస్కూల్స్ 103 ఉన్నాయి. జిల్లాలో మొత్తంగా 520 మందికి పైగా స్కావెంజర్లు పని చేసే అవకాశం ఉంది. దీంతో పాఠశాలల్లో విద్యుత్ తోపాటు ఆరోగ్యం భద్రత కల్పించినట్ల యిందని చెప్పవచ్చు.

నిధులు విడుదల..

ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధులు విడుదల చేస్తూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఒక పాఠశాలలో 30 లోపు విద్యార్థులు ఉంటే రూ.3వేల గ్రాంట్ విడుదల చేయనుంది. 31 నుంచి 100 లోపు విద్యార్థుల సంఖ్యఉన్న పాఠశాలకు రూ.6 వేలు, 101నుంచి 250 మంది ఉంటే రూ.8వేలు, 251 నుంచి 500 వరకు ఉంటే రూ.12వేలు, 501 నుంచి 750 వరకు ఉంటే రూ. 15 వేలు, 750 మందికి మించి ఉన్న పాఠశాలలకు రూ.20వేల చొప్పున గ్రాంట్ విడుదల చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పే ర్కొన్నారు. అయితే ఈమొత్తాన్ని 10 నెలల కు సంబంధించి ఒకేసారి విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

స్కావెంజర్ల నియామకంతో ఇబ్బందులు దూరం

కొద్ది నెలల క్రితం పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్లను తొలగించారు. అప్పటి నుంచి బడుల్లో అపరిశుభ్రత నెలకొంటుంది. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలకు నీరు లేక ఎండిపోతున్నాయి. అలాగే మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వాటిలో నీటిని ఉపయోగించక పోవడంతో దుర్గంధం వెదజల్లుతోం ది. చాలా పాఠశాలల్లో టాయిలెట్స్' నిరుపయోగంగా మారాయి. స్కావెంజర్లను నియమిస్తే తరగతి గదుల శుభ్రతతోపాటు పాఠశాల ఆవరణ, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచేఅవకాశం ఉంటుంది. అమ్మ ఆదర్శ కమిటీలకు బాధ్యతలు అప్పజెప్పడంతో పాఠశాలలు మరింత పరిశుభ్రంగా ఉండే అవకాశం ఉంటుంది.

విద్యతోపాటు ఆరోగ్యం ఎంతో అవసరం



విద్యార్థులకు మెరుగైన విద్యుత్ తో పాటు ఆరోగ్యాన్ని అందించవలసిన అవసరం ఉంది. మన ఊరు మనబడి ఆదర్శ పాఠశాలలు తదితర పథకాల కింద ప్రభుత్వ ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది. వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయవలసిన దానికి స్కవెంజర్ల అవసరం ఎంతైనా ఉంది. పాఠశాల పరిసరాలలో పరిశుభ్రతను పాటించి మెరుగైన వాతావరణం అందించడం స్కావెంజర్ల పాత్ర కీలకం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చాలా సంతోషకరం.

- కె.రాము, జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి

స్కావెంజర్‌ల నియామకం హర్షణీయం



ప్రభుత్వ పాఠశాలలలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం సహాయకులను నియమించడం హర్షణీయం. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి చొరవతో ప్రభుత్వం స్పందించి సహాయకుల నియామకం జీవో విడుదల చేయడం ఎంతో సంతోషకరం. పాఠశాలలో టాయిలెట్స్, మరుగుదొడ్లు నిర్వహణ లేకపోతే నిరూపయోగంగా మారే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని దష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సహాయకులు నియమించడం సంతోషకరమైన అంశం. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతోపాటు ఆరోగ్యాన్ని అందిస్తున్న పరిస్థితి నెలకొంది.

- చంద్రశేఖర్ రావు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

విధులు బహిష్కరించి న్యాయవాదుల ఆందోళన

నవతెలంగాణ-జనగామ

తన క్లైంట్ విషయంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఇద్దరు న్యాయవాదులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని నిరసిస్తూ తమ విధులను బహిష్కరించి న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. మంగళవారం జనగామ కోర్టు విధులను బహిష్కరించి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అలాగే సిద్దిపేట-జనగామ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో గంటల తరబడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ జనగామ అధ్యక్షుడు ఎలగందుల చంద్ర ఋషి మాట్లాడుతూ తమ క్లైంట్ కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన న్యాయవాదుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడం సరైనది కాదన్నారు. ఈ విషయంలో సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్



జనగామ జిల్లా నాయకులు కూరెళ్ల శ్రీనివాస్ రెడ్డి, సాధిక్‌అలీ, పరశురాములు, దయాకర్‌రెడ్డి, అమతయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విచారణ పేరుతో వివస్త్రను చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత



నవతెలంగాణ-జనగామ

బంగారం దొంగతనం నెపంతో దళిత మహిళపై పోలీసుల థర్డ్‌డిగ్రీ ప్రయోగించి విచారణ పేరుతో వివస్త్రను చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బూడిద రాజలక్ష్మి అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో లలిత పాల్గొని మాట్లాడుతూ షాద్‌నగర్‌కు చెందిన దళిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేందర్ అనే వ్యక్తి ఇంట్లో బంగారం దొంగిలించిందనే నెపంతో రాత్రి 8 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ కు పట్టుకొచ్చారన్నారు. అదే రాత్రి పురుష పోలీసులు చీర విప్పి నెక్కర్ తొడిగి మరీ కర్రలతో కొట్టాడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అదే దొంగతనం కేసులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిని పోలీసులు విచక్షణ రైతంగా చితకబాదడం ఆ ప్రజాస్వామిక మన్నారు. మహిళ అని కూడా చూడకుండా బూటుకాళ్లతో తొక్కిబెల్ట్‌లతో చితకబా దారని చెప్పారు. నేరం ఒప్పుకోవాలంటూ కన్నతల్లి ముందే కుమారుడు జగదీష్‌ను చిత్రహింసలు పెట్టినట్లుగా ఆవేదనవ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన డిఐ రామ్ రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే డిస్మిస్ చేసి వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పి.ఏకలక్ష్మి, నాగిళ్ల పద్మ, కాసోజు ఉపేంద్ర, చిటుకూరు మల్లమ్మ, టేకుల ధనలక్ష్మి, లక్ష్మి, తాళ్లపల్లి సప్న, తాళ్లపల్లి రజినిలు పాల్గొన్నారు.

కేరళ వయనాడ్ వరద బాధితుల సహాయార్థం నిధుల సమీకరణ





నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కేరళ రాష్ట్రంలోని వయనాడులో వరదల బీభత్సంలో నిరాశ్రయులైన ప్రజలకు చేయూతనందించేందుకు సీపీఐ (ఎం), పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. మంగళవారం నిర్వహించిన విరాళాల సేకరణకు ప్రజలు, వ్యాపారుల నుండి మంచి స్పందన వచ్చింది. మంగళవారం రూ.12,770లు వసూలు అయినట్లునిర్వాహకులు తెలిపారు. ఇదే కార్యక్రమాన్ని రేపు కూడా నిర్వహిస్తామన్నారు. దాతలువీలైన విధంగా సహకరించాలని కోరారు.ఎ వరికి తోచిన విధంగా వారు సహకరిస్తూ మిగతా వారికి కూడా సహాయం చేయమని చెపుతూ మానవత్వాన్నిచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ప్రెస్ క్లబ్ కమిటీ నుండి ప్రధాన కార్యదర్శి చెరుపల్లి అశోక్, కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పోలాస సోమయ్య కోతి సుధాకర్ గుమ్మడి రాజుల సాంబయ్య, కమ్మగాని నాగన్న గౌడ్, కొత్తకోట శ్రీనివాస్, నంద్యాల ఉమాకర్ , అపోజియాక స్వామి, కోలా రాములు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : కేరళ వరద బాధితుల కోసం మండల కమిటి ఆధ్వర్యంలో మంగళవారం విరాళం సేకరించారు. మండల కేంద్రంలో వ్యాపారుల, నాయకులు, అధికారులు, వద్ద నుండి వరద బాధితుల సహాయం కోసం పండ్ సేకరించి పంపించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకత్వం మండల బాధ్యులు తూటి దేవదానం, కమిట సభ్యులు చెన్నూరు ఉప్పలయ్య, రాపోలు సమ్మయ్య, లగ్గల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు చెందిన 14-భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) లపై ఎలాంటి కేసులు లేనందున, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రిలీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనగామ అసెంబ్లీ సెగ్మెంట్ 14-భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్నందున, ఎన్నికలు నిర్వహించిన ఈవీఎంలపై ఎలాంటి కోర్టు కేసులు లేనందున, ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు ఆ ఈవీఎంలను తదుపరి రాబోయే ఎన్నికల్లో వినియోగించుకునేందుకు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఘనపూర్ (స్టేషన్), పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్లు 15-వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్నందున, పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించిన ఆ ఈవీఎంలపై కోర్టు కేసు ఉండడంతో పరిష్కారం అనంతరం ఈవీఎంలను రిలీజ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి.భాస్కర్, బీఆర్ఎస్ ప్రతినిధి ఆర్.రవి, బీజేపీ ప్రతినిధి విజయ్ భాస్కర్, బీఎస్పీ ప్రతినిధి ఎం. చంద్రశేఖర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కిష్టయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ సేవలు చిరస్మరణీయం : పల్లా

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలకపాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సిద్ధాంతకర్తగా పేరు తెచ్చుకున్న గొప్ప మహనీయుడని కొనియాడారు. ఆయన అడుగుజాడలో నడిచి, రాష్ట్ర అభివృద్ధికి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోకల జమున, బీఆర్ఎస్ నేతలు. బండ యాదగిరి రెడ్డి, ఇర్రి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

సీఐకి నాయకుల అభినందనల వెల్లువ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రఘునాథపల్లి సీఐగా ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించగా మంగళవారం చిల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంఅందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంతెన లవకుమార్, మండల, గ్రామ నాయకులు ఇల్లందుల యాదగిరి, తాళ్లపల్లి బుచ్చయ్య, జీడి కోర్నెలు, గంగుల రవీందర్ రెడ్డి, రామగుండం (బుచ్చి) కొమురయ్య , గుర్రం విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నూతన సీఐగా విధుల్లోకి చేరిన ఇన్స్పెక్టర్ గాండ్ల వేణు ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఇంచార్జీ, జిల్లా నాయకులు కొలిపాక సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వక్కల రాజు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అభ్యర్థి నీలం యువరాజ్, నాయకులు మున్నీరు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



చిల్పూర్ నూతన ఎస్సైగా నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఫతేపూర్ మాజీ సర్పంచ్ బానోత్ రూప్లానాయక్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చందర్ నాయక్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా రోజూవారి కార్యాచరణ పకడ్బందీగా అమలు అవుతున్నదని, పరిశుభ్రత పరిరక్షణ అందరి బాధ్యతని పంచాయితీరాజ్ శాఖ అధికారి రామక్రిష్ణరావు అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో నీటి ట్యాంకులను శుభ్రపరచి, క్లోరినేషన్ చేశారు. గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపొదించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అనురాధ, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు, కారోబార్ పెద్దులు, ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ స్టేషన్ ఘనపూర్

దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనే డిమాండ్ చేస్తూ, మాజీ ఎమ్మెల్యే, దళిత మోర్చారాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆదేశాను సారం దళిత మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో అరిసెల తిరుపతి, కొలనుపాక శరత్ కుమార్, బూర్ల విష్ణుమూర్తి, తొటిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ముద్రబోయిన రజిత, రాజేష్ రెడ్డి, రాజేష్, సంపత్ కుమార్, కేతు సూర్య తేజ, తదితరులు పాల్గొన్నారు.

పరసరాల పరిశుభ్రత పాటించాలి ఎంపిడిఓ

నవతెలంగాణ-జనగామ డెస్క్



గ్రామాల్లో ఇంటి పరిసరా ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించి ఆరోగ్య సంరక్షణ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని లింగాల ఘనపురం ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని కొత్తపల్లి, లింగాల ఘనపురం గ్రామపంచాయతీ నందు గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఓహెచ్ఎస్ ట్యాంకు పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. వాటర్‌కిట్‌తో నీటి పరీక్షలు చేయడం జరిగింది. ఆశా వర్కర్లతో గ్రామంలో జ్వర సర్వే నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, పంచాయితీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతి సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా ఖజానాశాఖ అధికారిగా వి సత్యనారాయణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఖమ్మం జిల్లా నుండి బదిలీపై వచ్చిన వి సత్యనారాయణ మహబూ బాబాద్ జిల్లా జిల్లా ఖజానాశాఖ అధికారిగా మంగళవారం భాద్యతలను స్వీ కరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ ప్రెసిడెంట్ డి.అరుణ, ట్రెజరర్స్ జి రామకష్ణ, శ్రీనివాస్, సిహెచ్ వెంకన్న, కె కిషోర్, రమేష్, సుందర్, నరేష్, రూపేష్, రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు...

నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

- జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెద్దవంగర

నివాస ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిన్నవంగర గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి నిల్వ తో ప్రస్తుత సీజన్లో విష జ్వరాలు వ్యాప్తి చెందుతాయని అన్నారు. ప్రజలు నివాస గహాల వద్ద ఖాళీగా, నిరుపయోగంగా ఉన్న తొట్లు, డ్రమ్ములు, టైర్లు, కొబ్బరి బొండాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వినియోగించాలని సూచించారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీతా, గ్రామస్తులు పాల్గొన్నారు.

బదిలీ స్టాఫ్ నర్స్‌కు మిత్రుల సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం పీహెచ్‌సీ స్టాఫ్ నర్స్ శ్రీరామోజు ఈశ్వరి వరంగల్‌కు బదిలీపై వెళ్లింది. మంగళవారం ఆమెను కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ 1994-95 పదో తరగతి బ్యాచ్ క్లాస్‌మేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్ మాట్లాడుతూ ఈశ్వరి మెరుగైన వైద్య సేవలందించి అందరి ప్రశంసలు పొందిందని తెలిపారు. తన వైద్య సేవలను ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో పదోన్నతులు పొంది ఉన్నతస్థాయికి చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె స్నేహితులు దేశబోయిన సుధాకర్(పెంటయ్య), మారగాని సత్యనారాయణ, కేసముద్రం, ఇనుగుర్తి పీహెచ్‌సీ వైద్యులు తిరునగరి నంబికిషోర్, శ్రావణ్‌కుమార్, సురేష్, సీహెచ్‌ఓ సాజిద్, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ

నవతెలంగాణ-గార్ల

కేరళ రాష్ట్రంలో కొండచరియలు విరిగి పడి వరదలతో ప్రాణాలు, సర్వం కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయం అందించి భరోసాగా నిలవాలని సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ కోరారు. సీపై అధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం వయనాడ్ బాధితులకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో ఇబ్బందులు పడుతున్న వరద బాధితులకు సహాయసహకారాలు అందించి మనోధైర్యం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి బాధితులను అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు రమేష్, భీముడు, తదితరులు ఉన్నారు.

కారు ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మ్రిమిట్ట గ్రామానికి చెందిన ధనసరి వెంకన్న(45)ను కారు ఢీకొట్టడంతో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది స్థానికుల కథనం ప్రకారం... వెంకన్న తన వ్యవసాయ భాగవద్దకు సైకిల్ పై వెళుతుండగా గ్రామ సమీపంలో వెంకన్నను కారు ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయం అయింది. గమనించిన గ్రామస్తులు గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడి భార్య ధనసరి కవిత ఫిర్యాదు మేరకు గూడూరు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు వెంకన్న మృతితో మ్రిమెట్ట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అయ్యప్ప భక్త మండలి ఆర్థికసాయం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన ఉడుత రమేష్ యాదవ్ ఇటీవల మరణించాడు. మంగళవారం బాధిత కుటుంబానికి అమ్మాపురం అయ్యప్ప భక్త మండలి బృందం ఆధ్వర్యంలో రూ.12,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రమేష్ అకాల మరణం అయ్యప్ప భక్త మండలి బృందాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. రమేష్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బూరుగు వీరేష్, మార్క శ్రీనివాస్, మార్క ప్రకాష్, గోసంగి లక్మయ్య, మేరుగు భాస్కర్, కోటగిరి కష్ణమూర్తి, సురేష్, కొత్తూరు కరుణాకర్, బొమ్మెర భాషా, అత్తెల్లి ఏకాంతం, జూలూరి కిరణ్, పున్నం సారయ్య, బొట్ల అశోక్, వడ్లకొండ విజయ్, మహంకాళి రమేష్ (కరెంట్), గుగులోత్ శ్రీను (టెంట్), బాసాని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆర్థికసాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్‌లో మంగళవారం గంగారపు అశోక్ మాతృమూర్తి గంగారపు సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించింది. కేసముద్రం విలేజ్ గౌడ సంఘం అధ్యక్షులు రడం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.15,000 ఆర్థిక సహాయం అందజేశారు. గౌడ కులస్తుల కుటుంబాలలో విషాదం నెలకొన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రడం వెంకన్న, రడం నారాయణ, కొత్త శ్రీనివాస్, కదిర శ్రీనివాస్, చిర్రా యాకాంతం గౌడ్, రడం చిన్న వెంకన్న, రడం రామచంద్రు,బైరు వెంకన్న,చింత నూరి సతీష్,గాజగోని వీరన్న, డొనికాల రాజు, గాజగోని చిన వీరన్న,కదిర రాము, ఉట్కూరి యాదగిరి, ఉట్కూరి శీను, సురేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు, పాఠ్య సామాగ్రి బహూకరణ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని గంట్లకుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కన్నె సంతోష్ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు, విద్యార్థులకు పాఠ్య సామాగ్రిని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ ముక్తార్ పాషా మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో యువత సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కన్నె సతీష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొండ్రాతి శ్రీనాథ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు తాటిపాముల సంపత్, ప్రసాద్, వెంకటనర్సు, యూత్ నాయకులు రాకేష్, కార్తీక్, సాయి, అంగన్‌వాడీ టీచర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

బొల్లేపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అయోధ్య పురం సెక్టార్ పరిధి బోల్లపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులకు తల్లిపాల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. అన్నప్రాసన, అక్షరాభ్యాసం, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య పురం సెక్టార్ సూపర్వైజర్ విజయ కుమారి, అంగన్‌వాడీ టీచర్లు భారతి, ప్రేమలత, సుశీల, ఆయ పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆర్థికసాయం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రం లోని ఇందిరానగర్ కాలనీకి చెందిన మెకానిక్ వి యుగేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గార్ల-బయ్యారం సీఐ బి రవికుమార్, స్థానిక ఎస్సై జీనత్ కుమార్‌తో కలిసి మంగళవారం మృతుడి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు. పోలీసుల అధ్వర్యంలో రూ.10 వేల నగదు, 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందు ఉండే పోలీసులు మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడని తెలుసుకుని ఆర్థిక సహాయం చేయడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు : సీఐ

నవతెలంగాణ-మహబూబాబాద్

నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పలు పార్సెల్ ఆఫీసులు, కిరాణా షాపులలో, రైల్వే స్టేషన్స్, బస్‌స్టాండ్, అనుమానిత ఇండ్లలో నిషేధిత పదార్థాలు గుర్తించడానికి తనిఖీలు చేపట్టారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలిస్ జాగిలంతో డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి పలు ప్రాంతల్లో, అనుమానిత ఇండ్లలో తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కు గాని, పోలీసులకు గిని సమాచారం అందించాలని సీఐ కోరారు.

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. మండల కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాటిన ప్రతి మొక్కను బతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు దోహదపడుతుందని అన్నారు. మానవ మనుగడకు మొక్కలు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అయినప్పటికీ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి గ్రామ స్థాయిలో పేదలకు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి నిల్వలు, చెత్తాచెదారం లేకుండా చూడాలని అన్నారు. వర్షానికి సైతం లెక్కచేయకుండా అధికారులు హాజరై మొక్కలు నాటడాన్ని అభినందించారు. అనంతరం విద్యుత్‌శాఖ పొలంబాట కార్యక్రమంలో ఏడీతో కలిసి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి మరియన్న, తహసీల్దార్ కోడి చింతల రాజు ఎంపీడీఓ బాలరాజు, ఎంపీఓ పద్మకులు సత్యపాల్ రెడ్డి యాదవరెడ్డి, హెచ్ వెంకటేశ్వర్లు, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ కాసం లక్ష్మారెడ్డి, బాలాజీనాయక్, రాజేష్, క్రాంతి, పులి వెంకన్న తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అనుమతుల్లేకుండానే నిర్వహణ..

- మరిపెడ (బంగ్లా)లో శంకర్ క్లినిక్ సీజ్
- డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతి భాయి

నవతెలంగాణ-మరిపెడ

ఎలాంటి అనుమతులు లేకుండా రోగులకు వైద్యం చేస్తున్న క్లినిక్‌లపై డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతి బాయి కన్నెర్ర చేశారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న ఆర్‌ఎంపీ శంకర్ క్లినిక్‌లో ఆమె ఆకస్మిక తనఖీలు చేపట్టగా అనేక విషయాలు వెలుగులోకొచ్చాయి. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ... ఎలాంటి అర్హతలు లేకుండా రోగులకు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, యాంటీ బయాటిక్స్, సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూ చికిత్స చేస్తుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న రోగులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి తగిన చికిత్స చేయాలని ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని ఆదేశించారు. స్థానిక పోలిస్, రెవెన్యూశాఖ సహకారంతో చందా శంకర్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేసినట్టు తెలిపారు. మరిపెడ (బంగ్లా)లోని ఆర్‌ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్టు వచ్చిన ఆరోపణలతో వారిపై నిఘాపెట్టామని వివరించారు. రోగులు అనారోగ్యం పాలవుతున్నారని మెడికల్ షాప్ నిర్వహిస్తూ, దాని వెనుక చికిత్స కేంద్రాలను నిర్వహిస్తున్నారనే సమాచారం ఉందని అన్నారు. రానున్న కాలంలో మరిన్ని దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రథమ చికిత్స నిర్వాహకులు వారి పేరు ముందు "డాక్టర్" అని వాడు కోకూడదని, కిత్స కేంద్రం ముందు సూచిక బోర్డులపై 'ఫస్ట్ ఎయిడ్ సెంటర్' లేదా 'ప్రథమ చికిత్స కేంద్రం' అని మాత్రమే ఉండాలన్నారు. క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతర పేర్లతో సూచిక బోర్డులు ప్రదర్శించొద్దని సూచంచారు. రోగనిర్ధారణ చేసి మందులు, ఇంజెక్షన్‌లు చేయొద్దని అన్నారు. సెలైన్ బాటిల్స్ ఎక్కించడం, బెడ్స్ నిర్వహణ లాంటివి చేయొద్దని చెప్పారు. రోగులకు అధిక మోతాదు మందులు వాడడం, రక్త పరీక్షలు చేయడం,అబార్షన్లు కాన్పులు చేయడం వంటివి చేయొద్దని తెలిపారు. అనవసరమైన వైద్యం కోసం ఉన్నత వైద్యకేంద్రాలకు సిఫార్స్ చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యధికారి డాక్టర్ రవి, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిపిఎంఓ రవీందర్‌రావు, హెల్త్ ఎడ్యుకేటర్ కేవి రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్, ఏఎస్ఐ మహేందర్, కానిస్టేబుల్స్ కైలాసం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మురళినాయక్ మంగళవారం పంపిణీ చేశారు. అర్హులైన17 మంది లబ్ధిదారులకు చెక్కు లను అందజేశారు. నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలాన్ని అభివృద్ధి దిశగా ఉంచుతామన్నారు. త్వరలో పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయం, రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ దామోదర్, పార్టీ మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్, గ్రామశాఖ అధ్య క్షులు గంజి రాజేందర్ రెడ్డి, బైరు అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చిన్నాలకట్టయ్య, తమ్మడపల్లి కుమార్, మామిడి జనార్థన్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపొందించుకోవాలి

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

స్వచ్ఛత పాటించి పచ్చదనాన్ని పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 19వ వార్డులో చైర్మన్ పాల్గొని కురవి రోడ్ లోని మైనారిటీ స్కూల్ వద్ద పరిసరాల్లో నీటి నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రత పనులు చేపట్టాలని సూచించారు. మురుగు నీరు నిలువ లేకుండా తగు చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. అనంతరం కార్యక్రమాల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ విజయ, వార్డు ఆఫీసర్ కృష్ణయ్య, జగన్, మెప్మా ఆర్పీలు ఉమ, రాజమని, అంగన్‌వాడీ టీచర్ పద్మ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు పాల్గొని మాట్లాడారు. కొన్నేండ్లుగా చాలీచాలని వేతనాలతో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52,000మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. వారికి కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు లేవని అన్నారు. జీపీ కార్మికులకు ఇచ్చిన హామీల మేరకు జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వమే కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలని, పీఆర్సీలో అర్హులుగా గుర్తించాలని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పెండింగ్ బిల్లు తక్షణమే చెల్లించాలని కోరారు. జీఓ-51 సవరించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వాలన్నారు. సహజ మరణానికి రూ.5లక్షలు, దహన సంస్కారాలకు రూ.10000 కాకుండా కనీసం రూ.30,000 ఆర్థిక సహాయం అందించాలని కోరారు. లేదంటే ఆగస్టు 8న రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యంతోపాటు అత్యవసర సేవలైన విద్యుత్, మంచినీటి సరఫరాను సఫాయి బంద్ పేరుతో ఒక్కరోజు సమ్మె నిర్వహిస్తామని అన్నారు. అప్పటికి కూడా ప్రభుత్వం స్పందించకుంటే 48 గంటల నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సూపరింటెండెంట్ సత్య ప్రకాష్‌కు అందజేశారు. బిర్రు కనకలక్ష్మి, టేకుల శ్రీను, కొమ్ము భాస్కర్, లింగాడపు యాకయ్య, శ్రావణ్, సింగారపు యాకమ్మ, చెడుపెల్లి పద్మ, ఎం ప్రశాంత్, టి సుగుణ, టి సంజీవ, యాకయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



8న ఒక్కరోజు సమ్మె... ఎంపీడీఓకు వినతి

నెల్లికుదురు : గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాలరాజుకు ఈనెల 8న ఒకరోజు సమ్మె నిర్వహిస్తామని వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని గతంలో హామీలు ఇచ్చారని నేటికి వారి సమస్య పరిష్కరించకుండా కాలయాపన చేశారని అన్నారు. వెంటనే వారికిచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. చంద్రారెడ్డి, వీరయ్య, బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

సఫాయి బంద్ విజయవంతం చేయాలి

పెద్దవంగర: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన సఫాయి బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ అధ్యక్షుడు కుమారస్వామి కోరారు. ఈనెల 8న తలపెట్టిన సఫాయి బంద్ కార్యక్రమానికి సంబంధించిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ వేణుమాధవ్‌కు మంగళవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..జీపీ కార్మికులకు ప్రభుత్వం నెలనెలా జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. అర్హత కలిగిన కారోబార్లను బిల్ కలెక్టర్లు, సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఉపాధ్యక్షుడు చేత పరశురాములు, కోశాధికారి కోట శ్రీకాంత్, లక్ష్మణ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గూడూరు



ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఆయా ప్రభుత్వ కార్యాలయా ల్లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ చిత్రమటానికి ఎంపీడీఓ వీరస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, సూపరింటెండెంట్ కరణ్ సింగ్, కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడలో జయశంకర్ జయంతి

నవతెలంగాణ -మరిపెడ



మరిపెడ పట్టణ కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు అనంతరావు ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జయశంకర్ తన జీవితాంతం తెలంగాణ కోసం అవిరామంగా పోరాడి తెలంగాణ సాధించుటలో ప్రముఖ పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయ బందం జనార్ధనా చారి, దేవుల, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, ప్రసాదరావు, సారయ్య, జహీదా, సురేష్, బాబురావ్, రాజకుమారి, సుధా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తగూడ మండలంలో..

నవతెలంగాణ-కొత్తగూడ

కొత్తగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లలిత గారు, ఉపాధ్యాయులు సరస్వతి, మోహన్, రమేష్, రాధిక, భారతి, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

'సత్తార్ మియా' ఆశయాలు కనసాగించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గార్ల

రైతులు,కూలీలు, వ్యవసాయ కార్మికులు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సత్తార్ మియా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పార్టీ మండల మొదటి తరం నాయకులు షేక్ సత్తార్ మియా 7వ వర్ధంతిని స్థానిక మంగపతిరావు భవనంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సత్తార్‌మియా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అలవాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడారు. సాధారణ పేద రైతు కుటుంబంలో జన్మించిన సత్తార్ మియా మండలంలో అమరులైన ఐతపు మంగపతి రావు, తాళ్లూరి నరసింహారావు, అలవాల సుభద్రమ్మ మోత్కూరి రాఘవులు, గంగావత్ బాల్య, బాలు, వేజేళ్ల సైదులు రావు, అక్కినేని లక్ష్మీనారాయణ, తెల్లబోయిన గురవయ్య, చిలుక సత్యం, పోటు వీరభద్రం, ఇస్లావత్ రావుజీలతో పాటు, ఇప్పటికీ ఉద్యమాల్లో పాల్గొంటున్న సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, పాలడుగు భాస్కర్, వంగూరి రాములు, తాళ్లపల్లి కష్ణ, మచ్చ రంగయ్య, పి సో మయ్య, భాషా భాయ్‌కి సత్తార్ మియా సహచరుడుగాను, కొంత మందికి మార్గదర్శకులుగా నిలిచారని చెప్పారు. ప్రజా ఉద్యమాలలో కలిసి పనిచేసే క్ర మంలో ఎన్నో అవరోధాలను ఎదుర్కొని తుదిశ్వాస వరకూ ఎర్ర జెండా చెంతనే నిలిచాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ వర్ధంతి సభలో జిల్లా, మండల కమిటీ నాయకులు కందునూరి కవితా, భూక్య హరి, కె ఈశ్వర్ లింగం, బి లోకేశ్వరావు, కె మహేశ్వరావు, ఎస్‌కె మౌలానా, జి వీరభద్రం, టి శంకర్, సాయి, ఎస్ నాగరాజు, కోటయ్య, రాంబాబు, తదితరులు ఉన్నారు.



జిల్లా పోలిస్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మంగళవారం మహబూబాబాద్ జిల్లా పోలిస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్‌కేకన్ పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య మాట్లాడుతూ... సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమం, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమంలో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి చైతన్యం చేశారని అన్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాస్,ఆర్ఐ అడ్మిన్ అనిల్, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది, డీపీఓ సిబ్బంది, పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీ కార్యాలయంలో...

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఫ్లోర్ లీడర్లు సూర్లపు సోమయ్య, అజయ్ సారధి, కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, దండెబోయిన బుజ్జి వెంకన్న, పోతురాజు రాజు, దౌలాగర్ స్వాతి శంకర్, వట్టం జ్యోత్స్న శివకుమార్, కో అప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, మేనేజర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత ను పాటించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత ను పాటించాలని డీసీవో సంజీవరెడ్డి తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలం లోని కొంకపాక లో స్థానిక ఎంపీడీవో శంకర్‌తో పాల్గొని ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలను నాటారు. అలాగే వాటర్ ట్యాంక్ క్లీనింగ్,పారిశుధ్య పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణ, తడి పొడి చెత్త సేకరణ, మరుగుదొడ్ల నిర్వహణ,ప్లాస్టిక్ వాడకంపైన కలిగే దుష్పరిణామాలను ప్రజలకు అవగాహన కలిగించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో ఏపీఓ సుశీల్‌కుమార్, ఈసీ రాజు, ఏపీఎం కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి సదానందం, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని జెడ్పీసీఈవో రాంరెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనను మండల ప్రత్యేకాధికారి సంజీవరెడ్డి, శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్ , కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ భాద్యతలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుశీల్ కుమార్, ఈసి రాజు, కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్, పంచాయతీ కార్యదర్శి రఘు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడిలో దళితులను నిషేధించిన నాగరాజును అరెస్టు చేయాలి

డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సంఘీ ఏలెందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరం నడి ఒడ్డున ఉన్న ధన మైసమ్మ గుడిలోకి దళితులకు ప్రవేశం నిషేధించిన గుండా నాగరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘీ ఎలేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం దళిత హక్కుల పోరాట సమితి నాయకులు శివనగర్ లోని మైసమ్మ దేవాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలేంధర్ మాట్లాడుతూ 34వ డివిజన్ మెట్ల బావి వద్ద ఉన్న ధన మైసమ్మ దేవాలయంలోకి దళితులు ప్రవేశిస్తే మైల పడుతుందని వారిని నిషేధించిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. తాము వెళ్లి ఆలయ అధ్యక్షుడు బాబును వివరణ కోరగా వాస్తవమేనని తేలిందన్నారు. కుల దురహంకారంతో దళితులకు ప్రవేశం నిషేధించిన ఆలయ ప్రధాన కార్యదర్శి గుండా నాగరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నాగరాజుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు నగర బహిష్కరణ చేయాలని, లేనిఎడల తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చావు డప్పులతో నాగరాజు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు మంద నవీన్, ఠాకూర్ సునీత, సంధ్య, సుమలత, వేల్పుగొండ నర్సింగ్, పోలేపాక రాము, వనం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

37వ డివిజన్ లో స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ లో మంగళవారం స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మైనారిటీ కాలనీలోని వాటర్ ట్యాంక్ ప్రక్కన ఉన్న చెరువును సందర్శించి నీటిని పరీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్రాగే నీరుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఫ్లోరింగ్ టెస్ట్ చేసిన మంచి నీటిని త్రాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. కలుషిత నీరు తాగడం వలన అనారోగ్యాలు, దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నిరంజన్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య, వార్డు ఆఫీసర్ మౌనిక, నాయకులు బెడద వీరన్న, సంగారబోయిన చందర్, ముఖబీర్, రబ్బాని, రాంబాబు, ఫారజ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నరేష్, ఏఎన్ఎం ప్రణతి, ఆర్పీలు, ఆశాలు, అంగన్‌వాడీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే పెద్ది పుట్టినరోజు వేడుకలు


నవతెలంగాణ-నల్లబెల్లి



నర్సంపేట అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మంగళవారం మండలంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, నాయకులుజన్మదిన వేడుకలను నిర్వహించి కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బస్టాండ్ ఆవరణం లోని వారికి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీష్ శివాజీ, బోట్ల పవన్, గండు శ్రీధర్, గుమ్మడి వేణు, ఇతర మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇతర సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ పోరాటం స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-నెక్కొండ



తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పోరాట పటిమ, కృషి, త్యాగం స్ఫూర్తిదాయకమని నెక్కొండ సొసైటీ ఛైర్మన్ మారం రాము అన్నారు. నెక్కొండలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో చిత్రపటానికి పూలదండా వేసి నివాళులర్పించిన జయశంకర్ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపీపీ రమేష్, కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, గుంటుక సోమయ్య, దొనికెన సారంగం, దేవనబోయిన వీరభద్రయ్య, తాటిపల్లి శివకుమార్, మాదాసు రవి, ఈదునూరి వెంకన్న, కర్పూరపు శ్రీనివాస్, కొనిజేటి బిక్షపతి, వాగ్యానాయక్, తోట సాంబయ్య, భాస్కర్‌రెడ్డి, సత్యం, రఫీ, సురేష్, శ్రీనివాస్,బొడ్డుపల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్, శ్రీనివాస్, నరేందర్, కుమారస్వామి పాల్గొన్నారు. అలాగే రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల పరిషత్‌లో ఎంపిడిఓ దయాకర్, ఎమ్మార్సీలో ఎంఈఓ రత్నమాల, జీపీలో కార్యదర్శి సదానందం, పశువైద్య కేంద్రంలో డాక్టర్ మమత, మార్కెట్‌లో ఛైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణమీనన్‌రావు, నెక్కొండ, అప్పల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో హెచ్ఎంలు రంగారావు, శ్రావణ్‌కుమార్, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మాజీ ఎమ్మెల్యే పెద్ది జన్మదిన వేడుకలు

నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నెక్కొండ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పెద్ది జన్మదిన వేడుకల్లో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే నర్సంపేట నిర్వహించే మెగా రక్తదాన శిబిరానికి తరలివెళ్లారు. కార్యక్రమాల్లో పార్టీ నేతలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ'లకు అత్యధిక స్థానాలు కేటాయించాలి

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్

నవతెలంగాణ- ములుగుదెస్క్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ అన్నారు. అలాగే రాష్ట్ర జనాభాలో అత్యధికంగా 66 శాతం ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కేటాయించి బీసీ'ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. 1993 ఆగస్టు 14న ఏర్పాటైన బీసీ కమిషన్. కానీ ఆనాటి కాలం నుంచి నేటి వరకు బీసీ'లు ఓటర్లుగానే మిగిలిపోతున్నారే తప్ప రాజ్యాధికారంలో, అభివృద్ధి'లో, అన్ని రంగాల్లో అమడ దూరంలో ఉండడం అగ్రకుల పాలకుల పెత్తనమే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో బీసీ యువత, ప్రజలు, ఓటర్ల పాత్ర వెలకట్టలేనిదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ డిక్లరేషన్'ను వెంటనే అమలు చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ'లకు అత్యధిక స్థానాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని కిషన్ తెలిపారు.

జిల్లా మెడికల్ కళాశాలను రాష్ట్రం లోనే అత్యున్నతమైన మెడికల్ కళాశాలగా తీర్చిదిద్దాలి



జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ-ములుగుదెస్క్

జిల్లా మెడికల్ కళాశాలను రాష్ట్రం లోనే అత్యున్నతమైన మెడికల్ కళాశాలగా తీర్చిదిద్దాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తెలిపారు. మంగళవారం నేషనల్ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు వచ్చిన సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ మోహన్‌లాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలనే ముఖ్య ఉద్దేశంతో మారుమూల ప్రాంతమైన ఈ జిల్లా ప్రజలకు వైద్యం, ఆరోగ్యం, మెడికల్ విద్యను అందించే కృత నిశ్చయంతో మాజీ ముఖ్య మంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు ములుగు జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేసి అందులో భాగంగా 300పడకల ఆసుపత్రి, ప్రిన్సిపాల్, ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఇతర సిబ్బంది కూడా నియమించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్వయంగా దగ్గరుండి ఎప్పటికప్పుడు మెడికల్ కాలేజ్ పనులను త్వరగా పూర్తిచేసి మెడికల్ కాలేజ్ ని, ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొచ్చేలా పనులను పర్యవేక్షిస్తూ యుద్ధ ప్రతిపాదికన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తూ నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎక్కడ కూడా రాజీ పడకుండా పనులు చేయిస్తున్నారని గుర్తు చేశారు. మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అయిన డాక్టర్ చంద్రశేఖర్ (జనరల్ ఫిజీషియన్) సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రాజ్ దేవడే, ప్రొఫెసర్ డాక్టర్ భిక్షపతి రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిషోర్, ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ (చిల్డ్రన్స్), డాక్టర్ ఉషారాణి (గైనకాలజిస్ట్), డాక్టర్ వాణిశ్రీ(మైక్రో బయోలజీ), డాక్టర్ శాంతికుమార్(జనరల్ సర్జన్), డాక్టర్ వినయ్‌బాబు(సర్జన్), డాక్టర్ గౌతమ్(సైక్రాసిస్ట్), డాక్టర్ విజయ్ (ఈఎన్‌టీ), డాక్టర్ సుజాత (సర్జన్), డాక్టర్ సుహాసిని(స్కిన్‌స్పెషలిస్ట్), డాక్టర్ లక్‌పతి(ఈఎన్‌టీ)డాక్టర్ దీపికా(అనస్థీషియా),డాక్టర్ సమ్మయ్య (డయగ్నసిస్), డాక్టర్ అనిల్(చిల్డ్రన్స్ స్పెషలిస్ట్), డాక్టర్ భారతి(అనస్థీషియా), డాక్టర్ మాధవీలత(మైక్రో బయోలాజీ), డాక్టర్ శ్రీ కళా (అనస్థీషియా), డాక్టర్ శ్వేత రెడ్డి(గైకానిల జిస్ట్) డాక్టర్లతో స్వయంగా మాట్లాడి ఇక్కడ గతంలో కొందరికి పని చేసిన అనుభవం ఉన్న మీకు ఈ ప్రాంత ప్రజలమీద ఉన్న నమ్మకాన్ని, విశ్వాసాలను కాపాడుతూ ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తూ, మెడికల్ విద్యార్థులను ఉత్తమ డాక్టర్లుగా తీర్చిదిద్ది ములుగు జిల్లా మెడికల్ కాలేజీని ఒక ఆదర్శవంతమైన మెడికల్ కాలేజ్ గా నిలబెట్టాలన్నారు. ఇక్కడ మెడికల్ విద్యను అభ్యసించిన వైద్య విద్యార్థులు రాబోయే రోజులలో సమాజంలో అంచలంచెలుగా ఎదిగి మన జిల్లా మెడికల్ కాలేజ్ పేరు నిలబెట్టే విధంగా తీర్చిదిద్దాలని వారికి తెలిపారు. ఈకార్యక్రమంలో బైకాని ఓదెలు పాల్గొన్నారు.

బాలల హక్కులపై ఎంఎస్‌హెచ్‌ఎలు అవగాహన కలిగి ఉండాలి

వెంకటాపూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రిషిత

బాలల హక్కుల పరిరక్షణలో ఎంఎస్‌హెచ్‌ఎ కార్యకర్తలు కూడా భాగస్వామ్యులే..

పరిరక్షణ అధికారి ఎన్.హరికృష్ణ

నవతెలంగాణ-ములుగుదెస్క్

క్షేత్ర స్థాయిలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, దత్తత వంటి బాలల హక్కులపై ఎంఎస్‌హెచ్‌ఏ లు అవగాహన కలిగి ఉండాలని వెంకటాపూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రిషిత తెలిపారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో మంగళవారం ఎంఎస్‌హెచ్‌ఏ కార్యకర్తలకు బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం సోషల్ వర్కర్ (ఎఫ్) బి. జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈఅవగాహన కార్యక్రమానికి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రిషిత, డాక్టర్ భవ్య, పరిరక్షణ అధికారి ఎన్. హరికృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో 18 సంవత్సరాల లోపు పిల్లలకు అందించే సేవలను గురించి వివరించారు. అనంతరం పరిరక్షణ అధికారి ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండకుండా ఆడపిల్లలకు, 21 సంవత్సరాల వయసు ఉండకుండా అబ్బాయిలకు వివాహం చేయరాదని అలా చేసినట్లయితే అది చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మైనర్ బాలికలు శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతారని, కొన్ని సార్లు మరణం కూడా సంభవించే ప్రమాదం కూడా ఉందని అన్నారు. అదేవిధంగా నేటి సమాజం లో మైనర్ పిల్లలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని, అలాంటి సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే తమ గ్రామ స్థాయి సిబ్బంది అయిన అంగన్‌వాడీ టీచర్ల దృష్టికి తీసుకువస్తే అట్టి



పిల్లలను రక్షించి వారికి చట్టపరమైన సేవలను అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామంలోని పిల్లలందరిని ఎట్టి పరిస్థితుల్లో బడికి పంపాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అంతా పాటుపడాలని అన్నారు. ముఖ్యంగా సమాజంలో ఎంతో మంది వివాహం జరిగి చాలా సంవత్సరాలైనా కూడా సంతానం లేకుండా బాధపడుతున్నారని, కావున చట్ట బద్ధమైన ప్రక్రియ ద్వారానే దత్తత తీసుకోవాలని లేనిచో జైలు శిక్ష,జరిమానా ఉంటాయని తెలిపారు. రక్తసంబంధీకుల పిల్లాలనెవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే తప్పకుండా రిలేటిక్ అడాప్షన్ ప్రక్రియ ద్వారా మాత్రమే దత్తత తీసుకోవాలని అప్పుడే దత్తత తీసుకున్న తల్లితండ్రులకు, ఆ బిడ్డకు చట్టపరమైన హక్కులు వర్తిస్తాయన్నారు. అనంతరం చైల్డ్ లైన్ సూపర్‌వైజర్ బి.విక్రమ్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో పిల్లలను ప్రమాదకరమైన పరిస్థితుల నుండి కాపాడేందుకు చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్లు 1098 ,112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమం లో పిహెచ్ఎం శోభారాణి, హెచ్ఎస్ పుష్ప, ఎంపీహెచ్‌ఏ(ఎఫ్), ఏఎన్ఎంలు, ఎంఎస్‌హెచ్‌ఏ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ ప్రథమ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-ములుగుదెస్క్



ప్రజా గాయకుడు గద్దరన్న ప్రథమ వర్ధంతి వేడుకలు ములుగులోని డిఎల్ఆర్ గార్డెన్ లో గోల్కొండ బుచ్చన్న ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ ముఖ్యతిథిగా హాజరై గద్దరన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గద్దరన్న గురించి బాదం ప్రవీణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా ఉద్యమ నాయకుడు ముంజాల భిక్షపతి గౌడ్, ములుగు జిల్లా కళాకారులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై ఆశా కార్యకర్తలు అవగాహన కలిగి ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ- ములుగుదెస్క్



శ్వాసను పునరుద్ధించడము ఎలా చేయాలో, ఆశా కార్యకర్తలకు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం జరిగిన ఆశాడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య హాజరై సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి ఆశాలకు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ హాల్లో రాయినిగూడెం పీహెచ్‌సీ పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తల ఆశా "డే" కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు సిపిఆర్ ను అనగా కార్డియో- పల్మనరీ చేయాలని, అంటే శ్వాసను పునరుద్ధించడము ఎలా చేయాలో, ఆశా కార్యకర్తలకు అవగాహనను కల్పించారు. అదేవిధంగా తల్లిపాల వారోత్సవాల, ప్రాధాన్యతను వివరించారు. అలాగే వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగూ, చికెన్ గున్యా గురించి వివరించారు. ఆరోగ్య సిబ్బంది ఈవర్షాకాలంలో, అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, ఆరోగ్య విస్తరణ అధికారి, సురేష్, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి



సైబర్ నేరాలపై విద్యార్థినిలు అవగాహన పెంచుకోవాలని, ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంల కు సమాచారం అందించాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సూచించారు. సైబర్ నేరాలు, షీ టీమ్ లపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అనంతరం 55 మంది విద్యార్థినిలకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందించారు. ఈసందర్భంగా ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. మహిళలు విద్యార్థినిల రక్షణ కోసం షీ టీం ఏర్పాటు చేశామని, ఏదైనా ఆపదలో ఉంటే 100 నెంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మోసాలకు గురైతే 1930 నెంబర్ కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసీ లు పూజారి రమేష్, సంజయ్ నంద, స్వాతి, విద్యార్థినిలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ -తాడ్వాయి



తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని టెరిటోరియల్ విభాగం అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ సార్ వేడుకలు నిర్వహించారు అనంతరం ఆంటీ ప్లాస్టిక్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా టెరిటోరియల్ ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వలన ప్రపంచంలోని ప్రజల ప్రాణాలు ముప్పులో ఉన్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి హానికరం మాత్రమే కాదు, వరదలకు కారణంగా మారనున్నాయని పలు నివేదికలు వెల్లడించారు. ప్లాస్టిక్ నిషేధించడం అందరి బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు బీస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ కార్యాలయంలో..

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని వన్యప్రాణి విభాగం అటవీశాఖ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ ఎఫ్ఆర్ఓ కృష్ణవేణి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫారెస్ట్ శాఖ ఎఫ్ఎస్ఓ లు, ఎఫ్‌బీవోలు బి ఓ లు, సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను ఉంచి తమ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల డీఆర్వో ఆదిల్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు లింగం స్వరూప రాణి, బీట్ ఆఫీసర్లు పీరీల కార్తీక్, మిగతా సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల పదోన్నతి పీఆర్‌టీయూ ఘనత..



జోరుగా పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నెక్కొండ

షెడ్యూల్ ప్రకారం ఖాళీలు ప్రకటించగా మిగిలిన పోయిన స్థానాలకు పెండింగ్‌లో పెట్టాలనుకున్న పోస్టులను రాష్ట్ర వ్యాప్తంగా 1800 మంది ఉపాధ్యాయులకు అదనంగా పదోన్నతులు కల్పించిన ఘనత పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘానికే దక్కుతుందని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌గఫార్ అన్నారు. నెక్కొండ మండలంలోని ఎమ్మార్సీలో ఎంఈఓ రత్నమాలకు సభ్యత్వంను అందించారు. అలాగే అప్పల్‌రావుపేట, పెద్దకొర్పోలు, అలంఖానిపేట, నెక్కొండ ప్రాథమిక, ఉన్నత, కస్తూరిబా బాలికల, గురుకుల పాఠశాలలో మంగళవారం సభ్యత్వ నమోదును పీఆర్‌టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాలోతు ప్రతాప్‌సింగ్, కర్ర యాకుబ్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్, పత్తిపాక పిఎస్ హెచ్ఎం యుగేందర్‌లతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 శాతం పీఆర్‌సి ఫిట్‌మెంట్ తక్షణమే ప్రకటించాలన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించడంతోపాటు జీఓ నెంబర్ 11, 12 సవరించి బీఈడీ అర్హత కల్గిన ఉపాధ్యాయులను పీఎస్ హెచ్‌ఎంలుగా 10వేల పోస్టులను వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లోని ఐదు డీఏ లను, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులకు విశేషంగా సహకరించిన ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీలు మోహన్‌రెడ్డి, పూల రవీందర్‌లకు ఉపాధ్యాయుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అప్పల్‌రావుపేట జెడ్పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు యాకయ్య టీయూటీఎఫ్ నుంచి పీఆర్‌టీయూ సభ్యత్వం పొందినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో మండల అసోసియేట్ అధ్యక్షులు అయిలయ్య, కార్యదర్శులు ఈర్యానాయక్, భిక్షపతి, నెక్కొండ ఉన్నత పాఠశాల హెచ్ఎం రంగారావు, అప్పల్‌రావుపేట, అలంఖానిపేట ఇన్‌చార్జ్ హెచ్ఎంలు శ్రావణ్‌కుమార్, వినయ్‌కుమార్, కస్తూరిబా ప్రత్యేకాధికారి రజిత, ఉపాధ్యాయులు రమేష్, మనోహర్, విజయభాస్కర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత అతిముఖ్యం

నవతెలంగాణ-నెక్కొండ



మనం రోజువారీగా వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించినప్పుడే రోగాలు ధరిచేరవని నెక్కొండ సీఐ చంద్రమోహన్ అన్నారు. నెక్కొండ పోలీస్‌స్టేషన్ ముందున్న పరిసరాలను ఎస్సై మహేందర్, సిబ్బందితో కలిసి పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగిస్తూ శ్రమదానం చేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో చెత్తాచెదారం మళ్లీ పేరుకుపోకుండా ఆ ప్రాంతాల్లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటి సంరక్షణ భాద్యతను తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడంలో సమయం కేటాయిస్తే ఆరోగ్య సమస్యలు ధరిచేరవన్నారు. ఈ సీజన్‌లో పరిశుభ్రమైన వాతావరణంలేని క్రమంలో వ్యాధులు ప్రభలి ఆసుపత్రులకు పరుగెత్తాల్సి ఉంటుందన్నారు. సిబ్బంది ఇళ్లవద్ద శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలన్నారు.

రాబిన్‌హుడ్ ఆర్మీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో..

విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ..

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. అనంతరం సంస్థ సభ్యుడు అనుముల నితీష్ మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో పాఠశాలను సంవత్సరకాలం పాటు దత్తత తీసుకొని వారానికి రెండు రోజులు పౌష్టికరమైన ఆహారం అందించి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చామన్నారు. ఈ సేవా కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన స్టేషనరిని సమకూర్చుతామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు ఉడుత రాజు, చెట్టే రమేష్, గోపి, రాజేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ములుగుదెస్క్

ములుగు ఎస్టి కాలనీ, ములుగు అంగన్వాడి సెంటర్‌లో జయ శంకర్ సార్ జయంతి వేడుకలను అంగన్వాడి టీచర్ లక్ష్మీకాంతమ్మ మంగళవారం ఘనంగా నిర్వహించారు. అలాగే తల్లి పాల వారోత్సవాల సందర్భంగా 2 సంవత్సరాల లోపు పిల్లలకు అనుబంధ ఆహారం ఏ వయస్సు వారికి ఎంత మోతాదులో పెట్టాలో ఇంటింటికి అంగన్‌వాడీ ద్వారా తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి కాంతమ్మ ఆయా నజీయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

జిల్లా సంక్షేమ అధికారిని జేఎం స్వర్ణలత లేనిన

ములుగుదెస్క్:

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని జిల్లా సంక్షేమ అధికారిని జేఎం. స్వర్ణలత లేనిన అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బాలరక్ష భవన్ ములుగు నందు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ అధ్యక్షతన ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని జేఎం స్వర్ణలత లేనిన హాజరై ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ వారి జీవితాన్ని తెలంగాణ సాధన కొరకు దారపోశారని, వారు ఎంతోమందికి స్ఫూర్తినింపి తెలంగాణ కాంక్షను రగిలించి, తెలంగాణ ఉద్యమంలో అడుగుపెట్టేలా చేసి తెలంగాణ, ఉద్యమాన్ని బలోపేతం చేసి తెలంగాణ సాధించడం కొరకు కృషి చేసిన వారిలో ప్రప్రథములన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది కృష్ణవేణి, సుమన్, నరేష్ రాజు సంధ్య, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది రజిని నాగమణి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాలలో వైద్యశిబిరం

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని అప్పల్‌రావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇంచార్జ్ ప్రధా నోపాధ్యాయులు శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు స్వర్ణలత, భవిత, ఏఎన్ఎంలు విద్యార్థులకు కంటి, ఇతర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, భూలక్ష్మీ, రమేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
7
హనుమకొండ
బుధవారం ఆగస్టు 07, 2024 www.navatelangana.com

ప్రభుత్వ ఉపాధ్యాయులను ఐనవోలులోనే కొనసాగించాలి



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

ఐనవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు లను ఒంటి మామిడిపల్లి జెడ్పీహైస్కూల్‌కు డిప్యూటేషన్‌పై పంపించవద్దని పూర్వ విద్యార్థుల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎంఈవోను మంగళవారం కలిసి వినతిపత్రం అందించారు. ఎంఈవోను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ కుమారస్వామి, మాజీ ఉప సర్పంచ్ సతీష్ కుమార్, పూర్వ విద్యార్థుల పాఠశాల అభివద్ధి కమిటీ సభ్యులు బోళ్లపెల్లి సురేష్ గౌడ్, రాజారపు రాజ్‌మార్, నల్లబెట్ల చిన్న రాజుయాదవ్, బరిగెలా భాస్కర్, బరిగెలా రాజయ్య, కొండేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళకు బంగారాన్ని అప్పగించిన డిపో అధికారులు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

డ్రైవర్‌కు సమాచారం ఇవ్వకుండా మహిళ టాయిలెట్స్ కు వెళ్లడంతో ఆర్టీసీ బస్సు వెళ్లిపోగా సదరు మహిళ ఆర్టీసీ డిపోలో సమాచారం ఇవ్వడంతో ఆరు తులాల తూకంకల నెక్లెస్, పుస్తెల తాడు, 40 తులాల వెండిని సదరు మహిళలకు అప్పగించిన సం ఘటన మంగళవారం డిపోలో జరిగింది. జిల్లాలోని పోచంపల్లి గ్రామానికి చెందిన ఆడెపు రాధమ్మ అనే ప్రయాణికురాలు తొర్రూ రు డిపోలో బస్సు ఎక్కి జనగామ బస్టాండ్ కు రాగానే డ్రైవర్ కు సమాచారం ఇవ్వకుండా బస్సు దిగి టాయిలెట్స్ కు వెళ్ళింది. విషయం తెలియకపోవడంతో డ్రైవర్ బస్సును తీసుకొని ఉప్పల్ కు వెళ్లిపోయారు. ఇది తెలిసిన మహిళా ప్రయాణికురాలు డిపో అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆర్టీసీ సిబ్బంది బస్టాండ్లో అవుట్సోర్సింగ్ కానిస్టేబుల్ అనిల్ కుమార్‌కు సమాచారం అందియగా ఆయన బస్సు వివరాలు తెలుసుకొని బ్యాగు జనగామ డిపోకు తెప్పించారు. డిపో మేనేజర్ స్వాతి, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, సెక్యూరిటీ యాదగిరి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సమ్మయ్య, యాకయ్యలు సదరు మహిళలకు బంగారాన్ని, వెండిని అప్పగించారు.

ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికీ ఆదర్శం









నవతెలంగాణ-శాయంపేట

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో మంగళవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో, ఆయన విగ్రహాల వద్ద వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, వారిపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. ప్రభుత్వం అధికారికంగా జయశంకర్ జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాసాని చంద్ర ప్రకాష్, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, చిందం రవి, మారపల్లి రవీందర్, రాజేందర్, కట్టయ్య, రాజు, మార్కండేయ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలను బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అరికిళ్ళ ప్రసాద్, పోతు సుమలత రమణారెడ్డి, పొడిశెట్టి గణేష్, వెంకట్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్య క్షుడు వెదమూర్తి అన్నారు. మండల కేంద్రం హసన్‌పర్తి బస్టాండ్ లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సంఘం మండల నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చేసిన సేవలను, ఆయన గడిపిన నిద్రలేని రాత్రులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెలిసోజు కేదారి, నాయకులు పొన్నోజు రాజకుమార్, సాంబయ్య, వెంకన్న, నరేష్, రవి, రమణాచారి, ఓంకార్, నరేష్ చారి, సురేష్, రాజు కుమార్, హయగ్రీవచారి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ డెస్క్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ జయశంకర్ జయంతిని మంగళవారం వేలేరు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యార్థి బందాలు ఘణంగా నిర్వహించారు. వేలేరు, ఎర్రబెల్లి జెడ్పిహెచ్ఎస్‌లలో హెచ్ఎంలు జి.రాజన్న, ఎం.చంద్రమౌళి, ఎంపిపిఎస్ మాటుతాండాలో హెచ్ఎం భానుప్రసాద్‌రెడ్డి, యూపీఎస్ గుండ్లసాగర్ తదితర పాఠశాలల్లో ఆయాపాఠశాలల ఉపాధ్యాయ, విద్యార్థి బృందం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాదన ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన జయశంకర్ సార్ జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతిగా పనిచేస్తూ తెలంగాణ సమాజ చైతన్యానికి చేసిన కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమాలలో ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ, విద్యార్థి బందం పాల్గొన్నారు.

హనుమకొండ డెస్క్ : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత, తెలంగాణ ఇక జాతిపిత డాక్టర్ కొత్తపెల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జయశంకర్ చిత్రపటానికి పూల వాళ్ళ వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ జయశంకర్ గొప్ప పరిపాలన దక్షత గల వ్యక్తి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన యావత్ జీవితాన్ని ధారపోసిన గొప్పవ్యక్తి అని, జయశంకర్ ఆశయాలను నేటి యువతరం అవగతం చేసుకోవా లని ఆమె అన్నారు. రాష్ట్రసాధన కోసం కేవలం ఉద్యమమే కాకుండా, రాజకీయ అండదండలు కూడా అవసరమని ఇందులో భాగంగానే అన్ని రాజకీయ పార్టీలతో కలుపుకొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి డాక్టర్ జయశంకర్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్ల రమేష్, కళాశాల సహాయక రిజిస్టర్ అశోక్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజున ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పింగిలి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్. బి .చంద్రమౌళి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా ,తెలంగాణ రాష్ట్ర అవతరణలో దిశానిర్దేశం చేశారనీ నీళ్లు, నిధులు, నియామకాల కోసం వారు తెలంగాణ ప్రజలను చైతన్యపరచారనీ వారి సేవలను కొనియాడుతూ వారిని స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని కళాశాల తెలుగు విభాగాధిపతి ఎస్.మధు, సంస్కృత విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ కె.రాజేశ్వరి, హిందీ విభాగాధిపతి డాక్టర్ వి.మమత, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎ.మీనాక్షి, ఉపన్యాసకులు డాక్టర్ కె.శ్రీనివాస్, పిడి సుజాత, డాక్టర్ బి.సువర్ణ, టి.రమేష్ కుమార్, డాక్టర్ పి.పద్మ ఎం.ప్రవీణ్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాడిన ఉద్యమకారుడు, తెలంగాణ వాదాన్ని ప్రపంచాన్నికి వినిపించిన మహాజ్ఞాని, తెలంగాణ రాష్ట్ర పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్ ఆధ్వర్యంలో 55వ డివిజన్ భీమారం మెయిన్ రోడ్డు దగ్గర గల జయశంకర్ జయంతి వేడుకలలో భాగంగా వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విగ్రహాన్నికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకూ పోరాడిన వ్యక్తి ప్రొ.జయశంకర్ సార్ అని తెలిపారు ఆయన విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని. రాష్ట్రంలోని వర్సిటీల్లో ముఖ్యమైన పదవులు చేపట్టిన ఆయన జీవితాంతం బ్రహ్మచారిగానే ఉన్నారు. సమైక్య పాలనలో తెలంగాణ కి జరిగిన అన్యాయంపై కేసీఆర్ గారు సహా ఎందరినో చైతన్య వంతం చేశారు. జనాన్ని జాగతం చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమౌళి,జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంగాల విక్టరీ బాబు,చింతల లక్ష్మణ్,నాయకపు శ్రీనివాస్,గుంజ సాయికుమార్, నాతి సమ్మయ్య, బేతెల్లి యాకయ్య, బూర రాంరాజ్,ముచ్చ సుధాకర్,పోగుల రమేష్, నమ్మిండ్ల రవీందర్,సంగాల సరోజన,బూర రామకష్ణ (కిట్టు),జక్కుల శంతన్, కొడారి రాజు,సంగాల శంకర్, సంగాల దావీదు,పల్లపు రవికుమార్,కొండేటి టోనీ,దేవర సమ్మయ్య,నరెడ్ల శ్రీధర్,కొండపాక రఘు,పులి రజినీకాంత్,బుద్దె వేంకన్నా,చల్ల సంతోష్,జోరిక రమేష్, పోల్లేపల్లి రామూర్తి డివిజన్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ డెస్క్ : పరకాల మండల కేంద్రంతో పాటు పట్టణంలో అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎంపీడీవో, తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్, తాసిల్దార్ వెంకట భాస్కర్, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్‌పర్సన్ షో ద అనిత రామకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ ,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దామెర : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నీ పురస్కరించుకొని దామెర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనూ మరియు మండలంలోని పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాలలో ను ఒగ్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలరాజు పాల్గొన్నారు .అనంతరం గ్రామంలో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, మాజీ ఎంపీటీసీ శ్రీలత రాధాకష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, అంగన్వాడీ టీచర్ ,ఆశా కార్యకర్త, మహిళా సంఘాల వివో ఏలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమకొండ డెస్క్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు జీవితాన్ని త్యాగం చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 84వ జయంతి సందర్భంగా మంగళవారం కాజీపేట చౌరస్తానందు బిఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను కనుమరుగున పడకుండా వారి జీవితాన్ని త్యాగం చేసి తెలంగాణ ప్రజలను ఏకం చేసి రాష్ట్రం కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి జయశంకర్ అన్నారు, రాష్ట్ర ప్రజలను ఏకం చేసి ప్రతి ఒక్కరిని తెలంగాణ ఉద్యమకారులుగా మలిచిన జయశంకర్ కలలను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సాగునీరు త్రాగునీరు అందించడానికి ప్రాజెక్టులు కట్టి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ గా నామకరణం, భూపాలపల్లి జిల్లాకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా నామకరణం చేశారని తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు పాలు పాలడుగుల శివకుమార్, సుంచు అశోక్, శంగారపు బిక్షపతి, వేను, శంకర్, ప్రభాకర్, సర్వర్, హుస్సేన్, రవి కుమార్,పిట్టల కళ్యాణ్, శేఖర్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం అని ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి డి రాజేందర్ అన్నారు.తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 9 వ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. మంగళవారం ఆత్మకూరు మండలంలోని జయశంకర్ స్వగ్రామం అక్కంపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి స్థానిక మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేసి వేడుక ఘనంగా జరుపుకున్నారు అనంతరం రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ గురించి అనేక నివేదికలు వెలువడించిన వ్యక్తి అని తెలంగాణలో జరిగిన ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యల మీద,తెలంగాణ వెనుకబాటు తనం, తెలంగాణ నీటి వనరులపై, నియామకాల మీద, నిధుల మీద విస్తతంగా పరిశోధనలు చేసి తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసిన వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు. జయశంకర్‌సార్ అందరి హదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు .అనంతరం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అక్కంపేటలో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, సీనియర్ నాయకులు హంసాల్ రెడ్డి,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి ఆత్మకూరు మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం మిర్యాల కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాడబోయిన రవి, కొమ్ముల శ్రవణ్, పెరుమాండ్ల ప్రభాకర్, మోర బాలకృష్ణ, దేవేందర్ పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : తెలంగాణ సిద్ధార్థ కర్త, ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అలాగే గద్దర్ వర్ధంతి సందర్భంగా కార్యకర్తలు, నాయకులు ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. పొడుస్తున్న పొద్దు మీద... నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా అని పాటను తూటాగా మార్చిన యుద్ధనౌక గద్దరన్నారు. ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవ గుర్తింపుగా నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నాయకుడు డాక్టర్ రాజమౌళి, తోట సత్యం, మేడే శ్రీనివాస్, గంగం నరసింహారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు జాఫర్ షరీఫ్, మున్సిపాలిటీ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గడెపాక రామచంద్రం, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కౌన్సిలర్లు మంత్రి సుమలత శ్రీశైలం, 17వ వార్డు కౌన్సిలర్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మోర్తాల ప్రభాకర్, వేముల మల్లేష్, నోముల రాజు, అండాలు, శ్రీలత, రేణుక, ముని బేగం, రజియా బేగం, కష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అని ఆర్డీఓ డీఎస్ వెంకన్న కొనియాడారు.మంగళవారం ఆచార్య జయశంకర్ 90వ జయంతిని పురస్కరించుకొని ఆర్డీఓ కార్యాలయంలో, మండలంలోని చాగల్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి చుక్క లింగయ్య, మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో ఈఓ సత్యనారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ కమలాకర్, బీఆర్ఎస్వీ నియోజక వర్గ ఇంచార్జీ లకావత్ చిరంజీవి, ఆధ్వర్యంలోఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్టం సాధించాలనే సంకల్పంతో నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పట్ల కొనసాగుతున్న వివక్షను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా జయశంకర్ కృషి చేశారన్నారు.

రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ స్ఫూర్తి ప్రజలను ఎంతగానో ప్రభావితం చేసిందని, స్వరాష్టం సాధించాలని నిరంతరం పరితపించారని, మలి తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. ఉద్యమ కారుడి నుంచి మహోపాధ్యాయుడి వరకు ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అధ్యాపకులు లావణ్య, సాంబమూర్తి, సౌందర్య కారోబార్ చిరంజీవి, యూత్ నాయకులు పొన్న రాజేష్, నాగరాజు, గాండ్ల రాజు, వడ్లకొండ చిరంజీవి, రంగు ప్రభాకర్, రవి, రాజు,సిబ్బంది, వెంకటేష్, మహేందర్, నవీన్, కుమార్, సురేష్, ప్రణయ్, గోపి, దినేష్ పాల్గొన్నారు.

జనగామడెస్క్ : దేవరుప్పుల మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో రాము మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అర్పించిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రజల హదయాల్లో నిలిచిపోయారని,తెలంగాణ ఉద్యమానికి స్వరాష్ట్ర సాధనకు జయశంకర్ జీవితాన్ని అంకితం చేశారని,తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమంలో వివిధ రంగాల మేధావులను,ఉద్యోగ,వ్యాపారులను,విద్యార్థులను ఒక్క తాటిపైకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారని,తెలంగాణ రాష్ట్ర సాధనే ఉచ్చ్వాస నిశ్వాసాలుగా పోరాటం సాగించిన జయశంకర్ సార్ సేవలను తెలంగాణ సమాజం సదా స్మరించుకుంటుందని,తెలంగాణ ప్రజలు ఏవిధంగా నష్టపోయారో గణాంకాలతో సహా ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలుగా సజీవంగా ఉంచిన ఘనత ఆయనదేనని కొనియారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటి తహశీల్దార్ నవీన్ కుమార్, ఆర్ఐలు రాజు, అంద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ లు భాగ్యలక్ష్మి, వెంకటేష్, రికార్డు అసిస్టెంట్ లు మంజుల, మహేందర్ సిబ్బంది యాకయ్య, అక్బర్, చంద్రయ్య, రేణుక, కంప్యూటర్ ఆపరేషన్ అనురాగ్, సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ డెస్క్ : లింగాలఘనపురం మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి ఉత్సవాల సందర్భంగా మండల నాయకులు మండల కేంద్రంలోని చౌరస్తాలో ఉన్నటువంటి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటి చెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం అని కొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తినీ నింపి తెలంగాణ సాధించడంలో ఆయన చూపిన బాటే చిరుధారమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా, మండల గ్రామ శాఖ, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.





















తెలంగాణ దిక్సూచి ఆచార్య జయశంకర్

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్



నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్

తెలంగాణ దిక్సూచి ఆచార్య జయశంకర్ అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమారి రాజ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సేవలను కొనియాడారు. జయశంకర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస నరేష్, జిల్లా కమిటీ సభ్యులు స్వామి, ఎస్సీ బాయ్స్ ఎస్ఎంఎస్ హాస్టల్ కమిటీ సభ్యులు అభిరాం, అభి రామ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మహదేవపూర్ ఎస్సీ కాలనీలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేతతోపాటు జెడ్‌పిహెచ్ఎస్(ఉర్దూ మీడియం) ప్రధాన ఉపాధ్యాయులు ప్రకాష్ బాబు, ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతి, కళ్యాణి,సరావత్ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి శరత్, రాజుకుమార్, సునీత, రశీదా,శ్రీనివాస్,రాంబాబు,అర్జున్, మహ్మద్, మహేష్, స్కూల్ మాజీ చైర్మన్ ధర్మయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో మంగళవారం ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య మండల అధ్యక్షులు మేరుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో కాళేశ్వరంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘ గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. కాళేశ్వరం గ్రామ కమిటీ అధ్యక్షులుగా చకినారపు సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా గోర శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా లేతకారి చరణ్ దాస్, సహాయ కార్యదర్శిగా ఇనుముల సంతోష్, కోశాధికారిగా మేకల మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బెల్లంపల్లి రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మేకల సురేష్, బొల్లం కిషన్, రెవెల్లి సంతోష్, గోర దేవయ్య, చాకినారపు రాజబాబు మోతే తిరుపతి, లేతకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపెల్లి పరిధి అన్ని గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం కొనసాగుతోంది. వైద్యారోగ్య శాఖ డ్రై డే ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలకు డ్రై డే పై అవగాహన కల్పించారు. సూరారం గ్రామంలోని ఎస్సీ వాడను వైద్యారోగ సిబ్బంది సందర్శించారు. ప్రైమరీ స్కూల్ పిల్లలకు దోమల వృద్ధితో సంభవించే రోగాలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సోనాజి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ జీ సమ్మ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయురాలు పద్మ ఏఎన్ఎంలు కనకదుర్గ, శైలజ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి

నవతెలంగాణ-చిట్యాల

నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఈనెల 8న ప్రమాణ స్వీకరణ కార్యక్రమం విజయవంతం చేయాలని నూతన చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8న చిట్యాల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతే ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్ హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ జిల్లా, మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులందరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ అధ్యక్షతన మంగళవారం గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని గద్దర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ ఉద్యమాలకు మారుపేరుగా పేద వర్గాలకు అండదండగా అలుపెరుగని పోరాటాలు, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించిన గద్దర్ సేవలు మరువలేనివన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు మాట్లాడుతూ గద్దర్ నేటి తరానికి ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతయ్య, బిజెపి మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, టీసీ సంఘం ముదిరాజ్ నాయకులు గడ్డం స్వామి, యాదవ సంఘం నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దళిత మైనార్టీ నాయకులు ఉస్మాన్, సంఘ సీనియర్ నాయకులు నల్లాబుగా ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ అన్నారు.మంగళవారం మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మెచినేని రాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.బాధితురాలు కుటుంబాన్ని మదుకర్ మంగళవారం పరమర్శించి, అధైర్యపడొద్దని, అన్నివిధాలా అండగా ఉంటామని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు,సింగిల్ విండో డైరెక్టర్ రాము, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జాగరి హరీష్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామ్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సర్వీస్ నుంచి తొలగించాలని భూపాలపల్లి ధర్మ సమాజ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. షాద్ నగర్ పోలీసులు దళిత మహిళను వివస్త్రను చేసి రాత్రి థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆమెను కొట్టడం తన కుటుంబ సభ్యులను కొట్టడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం తక్షణమే రూ.25 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని, భవిష్యత్తులోఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భారీ ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు

జన వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుంపల శ్యాం

నవతెలంగాణ-పెద్దవంగర



జన వికాస స్వచ్ఛంద సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుంపల శ్యామ్, వేముల వెంకన్న అన్నారు. మంగళవారం ఉప్పరగూడెం గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మీ నరసింహ హాస్పిటల్ హనుమకొండ వారి సహకారంతో ప్రజలకు వైద్య పరీక్ష నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన వికాస కోఆర్డినేటర్ రమతో కలిసి వారు మాట్లాడుతూ.. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో జన వికాస సంస్థ అందిస్తున్న సేవలను మరింత విస్తతం చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుభాష్, పాషా, కష్ణవేణి, ప్రసన్న, రాజేష్, బాల వికాస కోఆర్డినేటర్ మద్దెల రమ, సరిత, మేనక తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు పాటుపడాలి







నవతెలంగాణ- తొర్రూరు

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలను మంగళవారం తొర్రూరులో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు దేవరకొండ కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి సిరికొండ విక్రమ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ శాంతి కుమారులు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జెఎసి నాయకులు కల్వకొలను ప్రవీణ్ రాజ్, తొర్రూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్‌చారి, పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ తంగళ్ళపల్లి సోమ సత్తయ్య, వార్డు కౌన్సిలర్లు భూసాని రాము, రోజా ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

ఐజేయూ అధ్వర్యంలో..

గార్ల: తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన కృషి ప్రశంసనీయం అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) మండల అధ్యక్షుడు నేల శ్రీనివాస్, కార్యదర్శి రూపన్ శంకర్ లు అన్నారు. టిడబ్ల్యూజే (ఐజేయూ) అధ్వర్యంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ని నిర్వహించారు. స్థానిక బస్ స్టేషన్ సమీపంలో ఉన్న జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యూనియన్ జిల్లా,మండల నాయకులు రావూరి ప్రశాంత్,తాళ్లూరి కొండల్ రావు,దువ్వ సతీష్, మాదా శ్రీకాంత్ ఉన్నారు.

బీఆర్ఎస్ అధ్వర్యంలో...

ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం బీఆర్ఎస్ మండల కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్‌స్టేషన్ సమీపంలో జయశంకర్ విగ్రహానికి ఆ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు పానుగంటి రాధాకష్ట, మాజీ సర్పంచ్ బానోత్ శ్రీను,ఎండి షఫీ, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

జూనియర్ కళాశాలలో

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ని మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ ఐవి రాజకుమారి, అధ్యాపకులు చాంప్ల, సత్యనారాయణ, వి. రవీందర్, జి సోమన్న, టి నాగేశ్వరరావు, డాక్టర్ యు శ్రీనివాస్, స్రవంతి, నాన్ టీచింగ్ స్టాఫ్, విమల,అంబేద్కర్, రాజశేఖర్, సత్యనారాయణ, ముత్తయ్య, సిద్దు ఉన్నారు.

జయశంకర్ ఆశయాలు కొనసాగించాలి

రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు కొనసాగించాలి అని తెలంగాణ(కాకతీయ) ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సం కె పల్లి శ్రీనివాస రెడ్డి కోరారు. మంగళవారంస్థానిక మార్వా డి సత్రంలో రాష్ట్ర కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు జయశంకర్ రూపొందించిన "నీళ్ళు - నిధులు - నియా మకాలు"అనే సిద్ధాంతం ఆధారంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కొనసాగి రాష్ట్ర ఏర్పాటుకు దారి తీసిందని తెలిపారు. అతని ఆశయాలు నూతన రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు బానోత్ మంగిలాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ హరిలాల్ , జిల్లా ఉపాధ్యక్షులు యం రాజిరెడ్డి, జిల్లా ఎక్సక్యూటివ్ సభ్యులు వీరన్న, ప్రసాద్, మురళీ, రాజేష్ పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్‌లో మంగళవారం తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,.ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీగా ఐదేళ్లు అవకాశం కల్పించిన ప్రజానీకానికి కృతజ్ఞతలు..

మాజీ జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్

నవతెలంగాణ -మరిపెడ

ప్రజాసేవకై ఐదేళ్ల క్రితం స్థానిక సంస్థల ఎన్నికల్లో మరిపెడ జడ్పీటీసీ అభ్యర్థిగా నేను బరిలో నిలబడగా నన్ను మీ ఓటు ద్వారా ఆశీర్వదించారని మరిపెడ జెడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి తేజవత్ శారద రవీందర్ నాయక్ తెలిపారు. ఐదేళ్ల పదవి కాలం పూర్తి చేసుకున్నా సందర్భంలో వారు మంగళవారం "నవతెలంగాణ" తో అమే మాట్లా డుతూ మరిపెడ మండల ప్రజలించ్చిన తీర్పుతో ప్రజా క్షేత్రంలో జడ్పీటీసీగానా వంతు బాధ్యతను అంత:కరణశుద్ధితో నిర్వర్తించానాని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అధిష్టానం ఆదేశాను సారంగా.. నా కర్తవ్యాన్ని నిర్వర్తించానని తెలిపారు. మండలంలో అభివద్ధి పనులకు జడ్పీ నుంచి నిధుల కేటాయింపుల్లోనూ నా వంతు పాత్ర పోషించానానీ. నేటితో నా పదవీ కాలం పూర్తి కానుడటంతో ప్రజాప్ర తినిధిగా కాకపోయినా ప్రజా నాయకురాలిగా ఎల్లప్పుడు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో చేదోడు వాదోడుగా నిలుస్తానన్నారు. అంతేగాక నాపై నమ్మకముంచి అవకాశం ఇచ్చిన డోర్న కల్ అభివృద్ధి ప్రదాత, జననాయకుడు మాజీ మంత్రి ధరంసోత్ రెడ్యా నాయక్‌కి, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవితకీ, మరిపెడ మండల జననేత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావుకి,యువ నాయకులు ధరంసోథ్ రవీచంద్ర నాయక్ స్వర్గీయ రామ సహాయం రంగారెడ్డికీ, అట్లాగే జిల్లా ,మండల, మాజీ ప్రజాప్రతినిధులందరికీ అదే విధంగా ఐదేళ్ల పాటు నాకు పాలన విభాగంలో సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సర్పంచుల కు, ఎంపీటీసీలకు, నాయకులకు, కార్యకర్తలకు, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులకు, ప్రత్యేకంగా తమ కష్ట సుఖాల్లో మా వేన్నంటే ఉండి తోడ్పాటునందించీన మా కుటుంబ సభ్యులకు, మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా యుద్ధ నౌక గద్దర్ సేవలు ఎనలేనివి

నవతెలంగాణ-మహబూబాబాద్

అనగారిన వర్గాలకు అండగా పీడిత శ్రామికుల వర్గాలకు గుండె చప్పు డుగా ప్రజా యుద్ధనౌక గద్దర్ జీవితాంతం పాటు పడ్డారని గిరిజన సామా జిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. మంగళ వారం మహబూబాబాద్‌లో అంబేద్కర్ సెంటర్‌లో గద్దర్ ప్రథమ వర్ధంతి సభలు ఘనంగా నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళు లర్పించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడారు. గద్దర్ తన ఉద్యోగాన్ని త్యాగం చేసి తన జీవితాంతం పీడిత ప్రజల కోసం పాటు పడ్డారని అన్నారు. దళిత గిరిజన హక్కుల కోసం దోపిడీ దౌర్జ న్యాలకు వ్యతిరేకంగా తన ఆటపాటలతో కాళ్ల గజ్జలు కట్టుకున ప్రజలను మేల్కొ ల్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దుడ్డేలా రామ్మూర్తి, గుగ్గిళ్ళ వీరయ్య, గుగులోతు బీమానాయక్, వాసం ఆనంద్ సతీష్, హనుమంతు, గణేషు, బిక్షపతి, బావసింగ్ సూర్యప్రకాష్ రామారావు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

జాతీయ బీసీ సంఘం

భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాకు మంగళవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. భారతదేశంలో బీసీలు శాతం 56శాతం ఉన్నారని, 50శాతం రిజర్వేషన్, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్థానిక సంస్థల్లో 42శాతం రిజ ర్వేషన్ అమలు చేయాలన్నారు. భారతదేశంలో బీసీ కుల గణన .కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ.విద్యా. ఉద్యోగ. రాజకీయ రిజర్వేషన్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆది మల్లేష్, సాయ్యన్న తాయప్ప, నరేష్, అనిల్ పాల్గొన్నారు.

సంపూర్ణ సురక్ష కేంద్రంపై అవగాహన

సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్

నవతెలంగాణ- నెల్లికుదురు

సంపూర్ణ సురక్ష కేంద్రంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ప్రధాన ఆస్పత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్ తెలిపారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక వైద్యాధికారి డాక్టర్ నందన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం అందించే సేవల గురించి వివరించారు. హెపటైటిస్ బి అండ్ సి, హెచ్ఐవి, ఎస్‌టిఐ, సీ ఫ్లీజ్ బారిన పడకుండా ఉండేందుకు సంపూర్ణ సురక్ష కేంద్రం కృషి చేస్తుందని చెప్పారు. ఈ మధ్య కాలంలో కేసులు ఎక్కువగా పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. సంపూర్ణ సురక్ష కేంద్రంలో ఆరోగ్య పరమైన సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. పూర్తి సమాచారం కోసం జాతీయ హెచ్ఐవి హెల్ప్ లైన్ నెంబర్ 1097లో సంప్రదించాలని కోరారు స్థానిక వైద్యాధికారి డాక్టర్ నందన, సీహెచ్ఓ మారమ్మ హెచ్ఇఓ యాకన్న, సూపర్వైజర్లు శాంతమ్మ, వసంత, సాహెన, అవుట్ రీచ్ వర్కర్లు గౌతమి, సంధ్య, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

విధుల బహిష్కరించి తొర్రూరు బార్ అసోసియేషన్ నిరసన

నవతెలంగాణ-తొర్రూరు

ఇటీవల న్యాయవాదులపై కక్షిదారులు, పోలీసుల దాడులు పేట్రేగి పోతున్నాయని బార్ అసోసియేషన్ తీవ్రంగా తీయబట్టింది. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ జనగామలో అడ్వకేట్ లు అమత రావు, కవిత లపై చట్ట విరుద్ధంగా జరిగిన పోలీసుల దాడి మరియు వారు ప్రదర్శించిన తీరును ఖండిస్తూ మంగళవారం తొర్రూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించి, నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై కక్షి దారులు,పోలీసుల దాడులు పెట్రేగిపోతున్నాయనీ, భాదింపబడే వారి పక్షాన అహర్నిశలూ పోరాటం చేస్తున్న న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పరిణామం కాదని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలను అరికట్టాలంటే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశ పెట్టాలని, ఇప్పటివరకు జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్యే ఘనపురం, ట్రెసరర్ సైదులు, న్యాయవాదులు బండపల్లి వెంకన్న, ప్రేమ్ చందర్, వల్లపు మహేష్, వేంకటేశ్వర స్వామి, పొడకంటి యాకాంబ్రం, వల్లపు మధుసూదన్, రఘురాంరెడ్డి, వల్లపు అయిలోని, లాలు, బొల్లం వెంకటేష్, నగేష్ దరావత్, లింగాల శ్రీను, ఎల్లేష్, బాషిపంగు వెంకటేశ్వర్లు, గంపల ప్రవీణ్, బొర్రా కుమార్ తదితరులు పాల్గొన్నారు .నిరసన బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు.

అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బార్ సభ్యులందరూ వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని లిగిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 9 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా గిరిజన హక్కుల దినోత్సవాలు విజయవంతం చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ కోరారు.

మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక పేరుమాళ్ళ జగన్నాథ భవనంలో తెలంగాణ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం బానోత్ వెంకన్న అధ్యక్షతన జరిగింది. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరి నాయక్ హాజరై మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం ఆగస్టు 9న జరుగుతున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం, స్వయంపాలన, జీవన విధానం, సంస్కృతి,ఆచార వ్యవహారాలను గౌరవిం చడం, గిరిజనుల అభివృద్ధి, భాషల గుర్తింపు,విద్య,ఆరోగ్యం వంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు కషిచేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిందన్నారు. ఆగస్టు 9 ప్రపంచ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం నినదించాలని ఐక్యరాజ్యసమితి 1994 లో చేసిన తీర్మానం లో పేర్కొన్నదని తెలిపారు. దేశంతో పాటు 90 దేశాలు ఐక్యరాజ్యసమితి తీర్మానం పై సంతకాలు చేశాయని గుర్తు చేశారు. అంతటి ప్రాధాన్యత కలిగిన రోజును కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 9న జరుగుతున్న ప్రపంచ హక్కుల దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసి గిరిజన తెగలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అన్నారు. తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న ఉమ్మడి సామూహిక జీవన విధానం, సంస్కృతి,ఆచారాలు,ఆహారఅలవాట్లపై దాడి జరుగుతోం దని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రాజ్యాంగంలోని గిరిజనుల హక్కులు,చట్టాలను కాలరా స్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై ఈ సందర్భంగా గలమెత్తాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న నాయక్ జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ ,శాంతి కుమార్, భూక్యా పుల్ సింగ్, పార్వతి, సాయి కుమార్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఖానాపురం



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో ఈగల భారతి మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కృషి మరువలేనిదని కొడియాడారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, ఎంపీఓ సునీల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ పథ్వీరాజ్, ఆఫీస్ సబర్డినేట్స్ రమేష్, చంద్రమౌళి, వన, పంపు మెకానిక్ రమేష్ లతోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గుణశ్రీ పాల్గొన్నారు.



ఎస్సై కి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ- పర్వతగిరి

పర్వత గిరి నూతన ఎస్సైగా భాద్యతలు చేపట్టిన ప్రవీణ్ ను వర్ధన్నపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో పాటు ఏనుగల్లు కాంగ్రెస్ నాయకులు తొర్రి కుమార్ యాదవ్, ధోని సంపత్, మాసాని భిక్షపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

ముర్రు పాలు అమృతం

సీడీపీఓ ప్రేమలత



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలను పట్టించినట్లయితే ఆ పాలు శిశువుకు అమృతంలా పనిచేస్తాయని సిడిపిఓ ప్రేమలత అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలు, వైద్య సిబ్బందికి తల్లిపాలు, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పోషకాలతో కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. గర్భిణులు గర్భం దాల్చిన వెంటనే ఆస్పత్రులకు వెళ్లడం, అంగన్వాడీ కేంద్రం నుంచి వచ్చే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అలాగే పాలు, కోడిగుడ్లు, ఆకు కూరలను తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యులు రాజేష్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు కమల, వసంత, పుష్ప, శ్రీవిద్య, కళావతి, ఆఫీస్, టీచర్లు వసంత, సరోజ, భవాని, రజిని, విజయనిర్మల పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నల్లబెల్లి:

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత, ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 89వ జయంతి వేడుకలను మంగళవారం ఎంతో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి, ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్చార్జిలు, మండల నాయకులు, జయశంకర్ సార్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు







నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుళ్ల కుమార స్వామి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కొరకు ఎంతో తపన పడి రాష్ట్రాన్ని సాధించే నాటికి అమరులైనారని, వారి ఆశ ధ్యాస మొత్తం తెలంగాణ రాష్ట్రం మీదనే ఉండేది తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్రం కొరకే పోరాటం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోమండ్ల హిలేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మార్గం భిక్షపతి,మాజీ ఎంపీపీ నూనె భిక్షపతి,మున్సిపల్ కౌన్సిలర్లు తోటకూరి రాజమణి,భానోత్ అనిత శ్రీను,మాజీ సర్పంచ్ గుగులోత్ గోపాల్ నాయక్,సీనియర్ నాయకులు సిల్వర్ కుమార స్వామి యాదవ్,తుమ్మల యాకయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అయిత ఎల్లయ్య,తోటకూరి శ్రీధర్, మాజీ సర్పంచ్ రవీందర్,మైస వీరన్న తదితరులు పాల్గొన్నారు.అలాగే హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద వున్న జయశంకర్ సార్ విగ్రహానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,హనుమకొండ జిల్లా కన్వీనర్ నమిండ్ల రవీందర్, కళా మండలి రాష్ట్ర నాయకులు వల్లందాసు ఏలియా,కాంగ్రెస్ నాయకులు డా. పెరుమాళ్ల రామకృష్ణ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి:

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణారావు సాధు రమేష్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ పుట్టినరోజు పురస్కరించుకొని మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రమణారావు, సాదు రమేష్ లు పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ రాష్ట్రం కొరకు ఎంతో తపన పడి రాష్ట్రాన్ని సాధించే నాటికి అమరులైనారు అన్నారు. వారి ఆశ ధ్యాస మొత్తం తెలంగాణ రాష్ట్రం మీదనే ఉండేది అని తెలిపినారు. తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్రం కొరకే బ్రతికినారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్, మనుజేందర్ రెడ్డి, కుమారస్వామి, రాజేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బ్యూలాహ్ బెట్రిస్, రాజకుమారి, అనిత రహీం, శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ:

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలను మంగళవారం లేబర్ కాలనీ లోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రంగశాయిపేటలో...

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం రంగశాయిపేటలోని ఆయన విగ్రహానికి కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ ప్రాంతంలో ఉన్న యువకులను విద్యార్థులను తన ఉపన్యాసాలు, రచనల ద్వారా మమేకం చేసి తెలంగాణ సాధనలో కీలకపాత్ర వహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.కార్యక్రమంలో యాదాల జగదీష్, మేకల సూరయ్య, భూంపల్లి జయశంకర్, వంగపల్లి సదానందం, ఇల్లందుల రవి, తేలు రాకేష్, జోరిక సదానందం, కలకోట క్రాంతి, మైదం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.